18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 24 ఫిబ్రవరి 2025 | పేజీలు 13

### శ్రీ గుంటి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవాల్లో
# పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**మాఘమాసం చివరి ఆదివారం సందర్భంగా భక్తుల సందడి**

**వైద్య శిబిరం, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సునీత**

**ఎడ్లపోటీలకు వచ్చిన రైతులతో పలుకరింపు.. సహపంక్తి భోజనం**



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని కోటంక సమీపంలోని శ్రీ గుంటి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాఘమాసం ఉత్సవాల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. మాఘమాసం చివరి ఆదివారం కావడంతో పెద్ద ఎత్తున ఉత్సవాన్ని నిర్వహించారు. గార్లదిన్నె మాజీ జడ్పీటీసీ విశాలాక్షి దంపతుల ఆహ్వానం మేరకు ఆమె క్షేత్రానికి వెళ్లారు. శింగనమల నియోజకవర్గ టూమెన్ కమిటీ సభ్యులు కేశవరెడ్డి, నర్సానాయుడు, రామలింగారెడ్డి ఇతర నాయకులతో కలిసి

మిగతా 3లో




### నాన్ జ్యూడిషియల్ స్టాంపుల
# విక్రయాల్లోనూ దందా!




**ధర్మవరం ప్రాంతానికి చెందిన ఓ పాత్రికేయుడు 50 రూపాయల విలువ గల నాన్ జ్యుడీషియల్ స్టాంప్ కావలసి ఓ స్టాంపు వెండర్ ను కలిశారు. డిమాండ్ ఉందని నటిస్తూ ఏకంగా 50 రూపాయలు స్టాంపుకు 200 రూపాయలు వసూలు చేశాడు. ఇదేమని అడిగితే నీవు వద్దంటే మరొకరు ఉన్నారు. ఇప్పుడున్న స్టాంపు తీసుకోకపోతే ఇక నా దగ్గర ఏమీ లేవు తీసుకుంటావో లేదో అది నీ ఇష్టం అనడంతో తన అవసరం దృష్ట్యా అడిగినంత ఇచ్చుకొని నాన్ జుడీషియల్ స్టాంపును తీసుకెళ్లిన పరిస్థితి ఏర్పడింది.**

- 100 స్టాంపుకు రూ. 200 నుంచి రూ.250 వరకు గుంజుడే గుంజుడు
- అక్రమ వసూళ్లకు బిత్తరబోతున్న జనం
- స్టాంపుల్లోనూ వాటాలు
- పర్సంటేజీల కోసమే కార్యాలయంలో అమ్మకాలు నిలిపివేత?
- ధర్మవరం రిజిస్ట్రేషన్ కార్యాలయం తీరిది

ధర్మవరం మేజర్ న్యూస్: ఇది ధర్మవరం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నాన్ జ్యుడీషియల్ ఈ స్టాంపులు విక్రయాలు జరుగుతున్న అవినీతి మాయాజాలం. రిజిస్ట్రేషన్ లేదా అగ్రిమెంట్ కోసం కార్యాలయానికి వెళితే ఆ కార్యాలయంలోకి అడుగుపెట్టినప్పుడు నుంచి తిరిగి వెళ్లే వరకు అడుగడుగున అమ్యామ్యాలు ఇచ్చు కుంటే తప్ప ఏ ఒక్క పని జరగని పరిస్థితి ఏర్పడుతోంది.

02



### గ్రూప్ - 2 పరీక్ష కేంద్రాలను
# పరిశీలించి బందోబస్తును సమీక్షించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాల, ఆర్ట్స్ కళాశాల, నలంద, ఎస్వీ డిగ్రీ కళాశాల, జెఎన్టీయు, రైపర్, అనంతలక్ష్మి, కె.ఎస్.ఎన్ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పి.జగదీష్ పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి, బందోబస్తులో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అన్ని పరీక్ష కేంద్రాలలో పకడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు .. మాల్ ప్రాక్టీస్ వంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులు సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

మిగతా 3లో

### నిబంధనలకు విరుద్ధంగా ఆర్డర్ పాస్ చేసి ఉద్యోగులతో చెలగాటం
# పని ఒత్తిడి

**అనంతపురంలో ఈఆర్ఓ వేస్ట్ ఆమె పని చేసినప్పుడు డ్యూటీ కి సంబంధించిన కాఫీ పాస్ చేసి అందులో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 వరకు ఫీల్డ్ లో ఉండాలని ఇంటి నెంబర్. 875/23, 21-8-23 నాడు హుకుం జారీ చేసింది. ఈ ఆర్డర్‌ని ఎవరు చెప్పారు ఆర్డర్ ఇయ్యమని అడగగా అప్పటిలో ఉన్న ఎస్సీ, ఎస్ఐఓ బాలాజీ, నా అని, ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. ఏఏఓ అరుణిమ, ఈ ఆర్డర్ పాస్ చేయగా జేఏఓలు భాగ్యలక్ష్మి, బాబా ఫక్రుద్దీన్ ఏ విధంగా అమలు చేశారు.**

- సమాచారం కోరితే ఉద్యోగులపై తీవ్రవత్తిడి
- 12 గంటల పని కోసం ఇష్టానుసారంగా వ్యవహారం
- విద్యుత్ శాఖలో దుమారం రేపుతున్న అరుణిమ వ్యవహారం

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**అరుణిమకి జేఏఓ బినామీ బాబా ఎవరు?**








అనంతపురం మేజర్ న్యూస్ లేబర్ ఆక్ట్‌కి తూటలు పొడిచినట్టు చేసిన వారిపై ఎందుకు చర్య తీసుకోకూడదు అని ఉద్యోగస్తులు భావిస్తున్నారు. ఈ సంబంధించిన విషయంపై కొంతమంది ఉద్యోగస్తులు ఆర్టిఐ యాక్ట్ పెట్టడం జరిగినది దీనితోపాటు కొంతమంది బయట సంఘాలు కూడా ఆర్టిఐ యాక్ట్ ద్వారా 8 ఏఎం టు 8 పీఎం పై విచారణ కోరినారు కాగా అది ఆఫీస్ లో అప్పుడు పనిచేస్తున్న ఒక జే.ఏ.వో బాబా ఆర్టిఐ వేసిన వారి ఇండ్ల దగ్గరికి పోయి దాదాపు పది ఆర్.టి.ఐ యాక్ట్ లను విత్ డ్రా చేయించాడని విశ్వసనీయ సమాచారం. గతంలో ఏవో, వేస్ట్ ఏఏఓ అరుణిమ తో పాటు తరుణ్ అని ఎల్డీసీతో ఏవో గారు ఘర్షణ పడినప్పుడు అప్పుడు కూడా అదే జేఏవో బాబా రాజి కుదిరిచ్చారని విశ్వసనీయ సమాచారం.

02



### కంటికి కనిపించే బోర్డు
# ప్రథమ చికిత్స కేంద్రం

**కొందరు డబ్బు సంపాదనే లక్ష్యంగా వచ్చిరాని వైద్యం**

**ప్రథమ చికిత్స యొక్క ప్రధాన లక్ష్యం వ్యక్తిని సజీవంగా ఉంచడం**

పరిగి మేజర్ న్యూస్: ఎవరికైన ఆరోగ్యం సరిగా లేకపోతే ఆ రోగాన్ని నయం చేసుకోవడం కోసం దగ్గరలో ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రథమ చికిత్స కేంద్రంలో ప్రాక్టీస్ చేస్తున్న వైద్యులను సంప్రదించి అవగాహన చేసుకుంటారు. దీనికి వ్యతిరేకంగా పరిగి మండలంలో కొంతమంది ప్రథమ చికిత్స కేంద్రాలను నిర్వహిస్తున్న వైద్యులకు డబ్బు సంపాదించాలి అనే రోగం సోకింది.ఎంతలా అంటే ఎలాంటి వైద్యం అయిన సరే మేము ఉన్నాము మీకు ఎందుకు డబ్బు మీది వచ్చీరాని వైద్యం లేదంటే ఆయుర్వేదంతో నయం చేసేస్తాం అనేలా ఉంది ఇక్కడ పరిస్థితి. పరిగి మండలంలో కొన్ని చోట్ల అబార్షన్లు చేయడానికి ఉపయోగించే కిట్లు ఉన్నాయి.

మిగతా 04

## అనంతలో నూతనంగా అమెరికన్ ప్రీ స్కూల్ ప్రారంభం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరం లోని కళ్యాణదుర్గం రోడ్ ఎన్నారై విద్యాసంస్థల ఆధ్వర్యం లో ఎన్నారై అమెరికన్ ప్రీ స్కూల్‌ను ఎన్నారై విద్యాసంస్థల ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి, ఎం.డి వెన్నపూస చంటి రెడ్డి, వైస్ ఛైర్మన్ దివ్యా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నారై ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం లో ఎన్నారై జూనియర్ కళాశాలలు అగ్రగా మిగా ముందుకు పోతున్న తరుణంలో అదే స్థాయి ఉత్సాహంతో అత్యున్న త స్థాయి ప్రమాణాలతో ప్రీ స్కూల్ (ఏసి క్యాంపస్) లను ప్రారంభిస్తున్నా మని, ప్రీ– కెజి, ఎల్. కె.జి,యు.కె.జి డే–కేర్ సర్వీసెస్ ప్రారంభించామని, ఏసి క్లాస్ రూం, ఇంటి దగ్గరకే తమ పిల్లలను దింపే విధంగా ట్రాన్స్పో ర్టేషన్, బెంగళూరు నుండి ప్రీ – స్కూల్ టీచర్ లతో అత్యుత్తమ కేరింగ్ తో విద్యాబోధన అందిస్తున్నామని తెలిపారు. కేవలం తరగతి గదికి 20 మంది విద్యార్థులతో ఏప్రిల్ నుండి తరగతులు నిర్వహిస్తున్నామని తెలప డానికి గర్వకారణం చెందుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌం డర్ వెన్నపూస సురేష్ రెడ్డి,డైరెక్టర్ అనూష రెడ్డి,యాజమాన్య ప్రతినిధులు వెంకటేష్, నవీనా రెడ్డి, శైలజ, వనజ, అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేష్,వివిధ బ్రాంచుల వైస్ ప్రిన్సిపాల్ లు అంబికా రెడ్డి, అపర్ణ రెడ్డి, రజనీష, ప్రియ రెడ్డి, విద్యా రెడ్డి, హర్షవర్థిని, సిబ్బంది పాల్గొన్నారు.

## మాడెనహళ్లిలో మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంపై కేసు నమోదు

డి. హీరేహళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మడేనహళ్లి పంచాయతీలో ఓ మహిళ పట్ల ఏ వ్యక్తి అనుచితంగా అసభ్యంగా, ప్రవర్తించాడని అదే గ్రామానికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో పాతకొత్తచెరువులో పోలీసుల గ్రామసభ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆదేశాలతో గుంతకల్లు మండలం పాతకొత్త చెరువు గ్రామంలో పోలీసుల గ్రామసభ నిర్వహించారు. గుంతకల్లు రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్ సూచనలతో ఎస్సై రాఘవేంద్రప్ప గ్రామస్తులతో మాట్లాడి నాటుసారా, కర్నాటక మద్యం, బెల్టు షాపులకు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, గంజాయి, తదితర మత్తు పదార్థాలు – అనర్థాలపై అవగాహన చేశారు. పేద, సామాన్య ప్రజల బతుకులను నాశనం చేస్తున్న మట్కా, పేకాటల జోలికెవరూ వెళ్లరాదని సూచించారు. గ్రామంలో ప్రశాంతత లోపించకుండా అందరూ సోదరభావంతో మెలగాలని కోరారు.

## తెలుగు భాష ఔన్నత్యాన్ని ఖండ ఖండాలకు చాటిన మహోన్నతుడు శ్రీ కృష్ణదేవరాయలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : తెలుగు భాష ఔన్నత్యాన్ని ఖండ ఖండాలకు చాటిన మహోన్నతుడు శ్రీ కృష్ణదేవ రాయులు అని శ్రీ కృష్ణదే వరాయల జయంతి వారో త్సవాల్లో కనేకల్ బలిజ సంఘం నాయకులు అన్నారు. శ్రీ కృష్ణదేవరాయల జయంతి వారోత్సవాల్లో భాగంగా కనేకల్లు బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కనేకల్ సంఘం అధ్యక్షులు ముక్తము మురళి, గౌరవ అధ్యక్షులు రాపా ప్రకాష్ మాట్లాడుతూ శ్రీకృష్ణదే వరాయల పాలనలో ప్రజలు ఎలాంటి కష్టాలు పడకుండా సుఖసంతోషా లతో జీవించారు అన్నారు. నేటికీ రాయల గొప్పతనం, రాయల కీర్తి, రాయల పాలన 500 సంవత్సరాల పైబడిన ఇంకను కీర్తిస్తున్నారంటే వారి పాలన ఎలా కొనసాగిందో చెప్పనక్కర్లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ అధ్యక్షులు ముక్తము మురళి, ఉపాధ్యక్షులు నాగిరెడ్డిపల్లి బొట్టు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దత్త రాజేష్, కోశాధికారి గుడి గుండ్ల దాసరి గంగాధర, సంయుక్త కార్యదర్శి కుమార్, గౌరవ అధ్యక్షులు రాపా ప్రకాష్, సద్దుల తిప్పేస్వామి, దత్తా వెంకటేశులు, మాజీ కోశాధికారి సద్దుల గోవిందరాజులు దత్త తిప్పే స్వామి, ఏలంజి రాఘవేంద్ర, చిక్కన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పని ఒత్తిడి

▸▸ మొదటి పేజీ తరువాయి




దీన్ని బట్టి చూస్తే ఈజెఓఓ బాబా ప్రతిక్షణం ప్రతి అంశాలలో ఏఏవో అరుణిమాణి కి ఒక బినామీగా కాపాడుకుంటూ వచ్చాడు అని విశ్వనీయత సమాచారం. క్రింద స్థాయి ఉద్యోగులంతా కలుసుకొని జే ఏ ఓ బాబా ఒక నాయకుడు కొడుకై చిన్న ఉద్యోగస్తులకు మద్దతు ఇవ్వకుండా ఏఏవో అరుణిమాకి మద్దతు ఇస్తున్నాడని నిలదీశారు. ఇది వాస్తవం కాదా!.ఈర్వో వెస్టులో చాలామంది రెవెన్యూ క్యాషియర్లు ఈ ఆర్ ఓ వెస్టులో బైపాస్ సర్జరీ చేసుకున్న పేషెంట్లు, స్టెంటిల్ చేసుకున్న పేషెంట్లు, షుగర్ పేషెంట్లు, బీపీ పేషెంట్లు, ప్యాంక్రియాస్ తీపించుకున్న పేషెంట్లు, ఆడవారు మరియు వీరి ఫ్యామిలీస్ లో కూడా పేషెంట్లు ఉన్నారు వాళ్లకి ఏమైనా అయి ఉంటే ఎవరి బాధ్యత, ఇంత మందిని వేధించడంలో ఎస్సీ, ఎస్ఏఓ, ఏఏఓ, జేవోలు బాధ్యత వహించాల్సిందిగా కోరుచున్నారు. ఎందుకు చిన్న స్థాయి ఉద్యోగస్తులు పైన ఇంత కక్ష సాధింపు అని చిన్న ఉద్యోగస్తులు ఆవేదన. ఈ జే ఏ ఓ లు అయితే ఎప్పుడు పడితే అప్పుడు సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్లని రెవెన్యూ క్యాషియర్లకి వేధించేవారు. కానీ ఈమె మాత్రము రెండు రోజులకు ఒకసారి మాత్రమే ఆఫీస్ కి వచ్చి అది కూడా గంటసేపు మాత్రమే పని చేసేది ఈ ఆర్ ఓ వెస్ట్ లో. ఈమెకి మాత్రము నెలసరి జీతము, చీరల వ్యాపారము ఆఫీస్ కి దుమ్మా, క్రింది స్థాయి ఉద్యోగుల పట్ల అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడి దుర్భాషలడము, చిన్న పెద్ద వయసు చూడకుండా ఆ గౌరవ పరచడము దీని తర్వాత ఎస్ఐఓ బాలాజీ ఎంక్వయిరీ వేయడము, ఆ ఎంక్వయిరీలో రెవెన్యూ క్యాషియర్లు నెగిటివ్గా రాసిచ్చిన దానిపై చర్యలు తీసు కోకపోవడం తో పాటు ప్రత్యేకంగా లేబర్ ఆక్ట్ కి తూట్లు పొడిచిన పైన కరపరిచిన ఎస్సీ, ఎస్ఏఓ, ఏఏఓ అరుణిమ, మరియు ఇద్దరు జేఓ ల పై ఎందుకు లేబర్ కోర్టులో విచారణ జరిపించకూడదని ఉద్యోగ సంఘాలు భావిస్తున్నారు. ఇప్పుడు కూడా ఈమె ప్రవర్తన రాయదుర్గం ఈఆర్వో లో కూడా ఈమె ప్రవర్తన మారలేదని ఉద్యోగస్తులు చెప్పుకుంటూ వస్తున్నారు. ఇంకొక పక్క ఈమెకి రాయదుర్గం నుండి నెల్లూరుకి లేదా కడప కి ట్రాన్స్ఫర్ చేస్తారని ఉద్యోగస్తులు గుసగుసలు. లేబర్ కోర్టులో కొంతమంది 8 ఏ ఎం టు 8 పీఎం ఆర్డర్ పైన కోర్టులో కేసులు వేశారని , అవి ఏమిటో వచ్చే కథనంలో తెలుసుకుందాం.

## నాన్ జ్యూడిషియల్ స్టాంపుల విక్రయాల్లోనూ దందా!

▸▸ మొదటి పేజీ తరువాయి

క్రయవిక్రయదారులకు డిమాండును సృష్టించడం వారి జేబులు గుల్ల చేయడం పరమావధిగా పెట్టుకున్నట్లు ఉంది. అవినీతిలో రెవిన్యూ, పోలీస్ శాఖ ఆరితేరింది అనుకుంటే వాటిని మించి రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అవినీతి అక్రమ వసూళ్లలో తమకు మరెవరు సాటి రారని నిరూపిస్తున్నారు. కార్యాలయంలో చిన్న స్థాయి ఉద్యోగం నుంచి రైటర్లు స్టాంపు అమ్మకం దారుల వరకు పోటీపడి అక్రమ వసూళ్లకు తెగబడుతున్నారు. గత కొన్నేళ్లుగా ఈ స్టాంపు నాన్ జ్యుడీషియల్ స్టాంపుల అమ్మకాల్లోనూ భారీ ఎత్తున దందా కొనసాగిస్తున్న అడిగే వారే లేకపోవడం వెనుక పర్సెంటేజీల కోసం కక్కుర్తి పడడమే. వంద రూపాయలు స్టాంపును అదే ధరకు అమ్మాల్సి ఉంటుంది లేదంటే 100 రూపాయల స్టాంపు కు రూ 110 రూపాయలు వసూలు చేయాలి అలా కాకుండా ఏకంగా 100% నుంచి 150% వరకు అధికంగా అమ్ముతూ విక్రయిదారుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. వెండర్లు అమ్మకాల ద్వారా వచ్చిన భారీ అవినీతి సొమ్ములో జిల్లా అధికారులతో పాటు స్థానిక అధికారికి పర్సెంటేజ్ ప్రకారం చెల్లిస్తూ అమ్మకానికి సహకరిస్తున్న రైటర్లకు సైతం పర్సెంటేజీ ఇచ్చుకునే పరిస్థితి నేడు నెల కొంటోందని ఆ శాఖ వర్గాలే పేర్కొంటున్నారు. ఇలా పర్సెంటేజీల రూపంలో 30 నుంచి 40% ఇచ్చుకోగా మిగిలిన మొత్తం వెండర్లు నిట్ట నిలువునా ప్రజలపై పడి దోచుకుంటున్నారు. ఈ లెక్కన ప్రతిరోజు రూ.15000 నుంచి రూ.20000 దాకా వచ్చిన అదనపు సంపాదనలో ఆయా పర్సంటేజీల ప్రకారం సమర్పించుకొని మిగిలిన సొమ్మును బొక్కేస్తున్నారు.

### కార్యాలయ అధికారులే అమ్మకాలు నిర్వహించాల్సి ఉన్నా...

లైసెన్సుడ్ స్టాంపు వెండర్లతోపాటు స్వయంగా కార్యాలయంలోనూ ఈ స్టాంపు, నాన్ జుడుసియల్ స్టాంపులు అమ్మడానికి వీలుంటుంది. ఆ కార్యాలయంలో అధికారులు ప్రజల సౌకర్యార్థం నాన్ జ్యుడీషియల్ స్టాంపులు అందుబాటులో పెట్టాల్సిన నిబంధన కూడా ఉంది. అయితే కార్యాలయ సిబ్బంది అమ్మకాలు నిర్వహిస్తే ఒక్క పైసా కూడా అదనంగా అక్రమార్చనకు అవకాశముండదు. దీంతో ప్రైవేట్ వెండర్ లను ప్రోత్సహిస్తూ వారితో కుమ్మక్కు కావడంతో ఆ వెండర్లు ఇష్టారాజ్యాంగ అమ్మకాలు నిర్వహిస్తూ 100 నుంచి 150 శాతం అదనంగా విక్రయిస్తూ క్రయవిక్రయదారుల జేబులు గుల్ల చేస్తున్నారు. ఒకపక్క లో ఫీజు (సబ్ రిజిస్ట్రార్ కు ఇచ్చే మామూల్లు) మరోవైపు రైటర్ల ఫీజు ఇంకోవైపు స్టాంపు ల రూపంలో దందా ఇది చాలదన్నట్లు రిజిస్ట్రేషన్ అనంతరం కానీ ముందుగా కాని సీల్ వేసిన సిబ్బందికి కొంత ముట్ట జెప్పుకోవాల్సి రావడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఈ వరుస అక్రమ అవినీతి దందాలకు జడిసిన ప్రజలు ధర్మవరంలో రిజిస్ట్రేషన్ అంటేనే వద్దు రా బాబోయ్ అనే పరిస్థితి ప్రతి ఒక్కరిలో నెలకొంటోంది.

## ప్రజల సమన్వయంతో వాటర్ షెడ్ అభివృద్ధి





ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రకృతి వనరులైన నేల, నీరు, వృక్ష సంపదను సక్రమంగా వినియోగించుకోవడమే వాటర్ షెడ్ ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా వాటర్ షెడ్ అడిషనల్ పీడీ ఆర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని బూదగవి గ్రామంలో ఆదివారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ వేదికలో వాటర్ షెడ్ అడిషనల్ పీడీ ఆర్ సుధాకర్ రెడ్డి నీటి ఆవశ్యకతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలోని వర్షాధారిత ప్రాంతాల్లో భూగర్భ జలాలతో వ్యవసాయం చేస్తున్నట్లు తెలిపారు. అంతకమునుకు గ్రామ శివారులో పారం పాండ్ పనులకు భూమి పూజలు నిర్వహించారు. అనంతరం గతంలో జరిగిన పనుల వద్ద ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో విద్యార్థులు, రైతులు, ప్రజలతో భారీ ప్రదర్శన చేపట్టారు. ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులకు వకృత్వ పోటీలు నిర్వహించారు . పోటీల్లో 20 మంది విద్యార్థులు పాల్గొనగా ముగ్గురు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందినట్లు ప్రకటించారు. విజేతలు నవ్య, నాగేశ్వరి, నందిని లకు మెమెంటో తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ చైర్మన్ చిత్రగుడి చిరంజీవి వాటర్ షెడ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలో అమ్మవారికి మంగళసూత్రం వితరణ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలం కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ఆర్యవైశ్యులైన పోలాగీతావాణి వారి కుటుంబ సభ్యులుగా విచ్చేసి అమ్మవారికి మంగళసూత్రం దాదాపు రూ.1లక్ష విలువగల మాంగల్యం ఇవ్వడం జరిగినది. ఆలయ అర్చకులు నందకిషోర్ స్వామి చెన్నకేశవ స్వామి పూజలు నిర్వహించినారు ఆలయ వ్యవస్థాపకులు తలారి పరుశురాముడు శకుంతలమ్మ దంపతులు గతంలో భక్తులు అందరిని భాగస్వాములు చేయాలని 521 ఒక్క రూపాయి చెప్పగా భక్తులు అందరూ కలిసి ఒక మంగళసూత్రం ఇవ్వగా ఇప్పుడు 2 వ మంగళ సూత్రం పోలా గీతా వాణి ఇవ్వడం జరిగినది వారికి వారి కుటుంబానికి ఆ లక్ష్మీనారాయణ స్వామి దివ్య ఆశీస్సులు ఉండాలని ఆ దేవున్ని కోరుకుంటూ స్వామి వస్త్రముతో శాలువాతో సన్మానించి స్వామి అమ్మవారి తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగినది. ఆలయ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అనంతరం అన్న ప్రసాద వితరణ పోలా గీతావాణి చేతుల మీదుగా జరిగినది. ఈ కార్యక్రమంలో అన్నదాన సేవకులు ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ నెల 26వ తేదీన బుధవారం మహాశివరాత్రి పురస్కరించుకొని పట్టణ పల్లె ప్రజలందరికీ మహా భాగ్యంగా భారతదేశం నందు ఉన్న పవిత్ర వివిధ నదుల గంగ యమునా సరస్వతి త్రివేణి మానస సరోవరం నుండి జలాలను మరియు 144 సంవత్సరాలు ఒక్కసారి వచ్చే మహా కుంభమేళ గంగాజలాలను తీసుకురావ డం జరిగినది. అలాగే శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి పుణ్యక్షేత్రంలో మహాశివరా త్రి సందర్భంగా నర్మదా బాణలింగ మధు వర్ణం సాలిగ్రామ్ కాశీ శివలింగం ఏర్పాటు చేయడం భక్తాదుల స్వహస్తాలతో వివిధ గంగా జలాలు తీర్థాలతో ఆవుపాలతో మహా శివునికి అభిషేకాలు భక్తుల చేతుల మీదుగా చేయించబడు ను. ప్రతి ఒక్కరికి చిన్న కలశాలతో ఈ గంగా జలమును ఇవ్వబడునన్నారు.

# అకుంటిత దీక్షతో... నూతన రథం ప్రారంభం

### 25 రోజులుగా నిమగ్నమైన ఆచార్యులు

### పకడ్బంధీగా నూతన రథం తయారు



కూడేరు: మేజర్ న్యూస్ : స్థానిక జోడు లింగాల శ్రీ సంగమేశ్వరస్వామి నూతన రథం ఆదివారం పకడ్బంధీగా ప్రారంభం అయ్యిందని దేవాదాయశాఖ ఈఓ రమేష్ బాబు పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి. తొలుత పూజ చేసి రథం తయారు ప్రారంభించిన ఈ సందర్భంగా దేవస్థానం అభివృద్ధి కమిటీ పెద్దలు కోకా వరప్రసాద్, రథం తయారు చేసే అచార్యులు రాజశేఖర్ ఆచారి, శరణ ఆచారి లు చురుకుగా పనులు కొనసాగిస్తున్నారు. అంతేగాక తోపుదుర్తి రామాంజనేయులు, అంకె సంగప్ప, నాపా మల్లికార్జున, సన్నీరప్ప, చాకలి ఓబుళప్ప లు రథం తయారులో సహాయ సహకారం అందిస్తున్నారు. ఈ సంధర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ నూతన రథం తయారీకీ మంచి సంకల్పంతో పనులు ప్రారంభం అయినప్పటికీ దాదాపు 48 లక్షల రూపాయలతో పనులు పూర్తి అవుతాయని భావించామన్నారు. అయితే నూతన రథం పూర్తి స్థాయిలో పూర్తవడానికి సుమారు 60 లక్షల రూపాయలు అవసరరం అవుతాయన్నారు. అయితే విరాళాలు నూతన రథం తయారుకి దాతలు కొంత మొత్తం ఇచ్చారని, పూర్తీ స్థాయిలో నూతన రథం స్వామి వార్ల కళ్యాణం, తిరుణాళ్ళు జరిగే రోజుకు రథంను అందజేయాలంటే మరింతమంది దాతలు ముందుకొచ్చి విరివిగా విరాళాలు ఇవ్వాలని, సంప్రదిచాల్సిన సెల్ నెంబర్లు 9440050289,9704991552 లకు సమాచారం అందించి శ్రీ సంగమేశ్వరస్వామి కృపకు పారుత్రులగుదురని గ్రామ పెద్దలు విజ్ఞప్తి చేశారు.

## అలరించిన పౌరాణిక నాటకాలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ భాషా, సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో శ్రీ అరుణాచలేశ్వర నాటక మండలి శనివారం పౌరాణిక నాటకాలు ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి. జిల్లా మండలంలోని మరూరు గ్రామంలో మరో ఊరు చిన్న కదిరయ్య స్వామి సన్నిధానంలో రాత్రి నుండి చెలవారు జామున వరకు నాటక ప్రదర్శన సాగింది. ముఖ్య అతిథులుగా రవికాంత్ రమణ, సుబ్బరాయుడు, శ్రీరాములు, మదమంచి రామకృష్ణ, కుగిరి జయచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాన్పు సీను, గయోపాఖ్యానం,, భక్త చింతామణి సత్య హరిచంద్ర లలో కళాకారులు తమదైన శైలిలో సహజ పాత్రలను పోషిస్తూ పద్యాలను రాగయుక్తంగా పాడుతూ ఆహుతులను రంజింప చేశారు. అనిత కుమారి, వెంకట్ రెడ్డి, ప్రసాద్,. శ్రీనివాస్ అరవింద్ రెడ్డి, రామకృష్ణ గౌడ్ రామాంజనేయులు యాదవ్ లు చెబుతున్న కొన్ని డైలాగులకు పద్యాలకు ప్రేక్షకుల నుండి విజిల్స్, కేరింతలతో ప్రాంతం మార్మ్ రోగింది. ఒకపక్క చల్లటి గాలులు వేస్తూ చలి పెడుతున్నప్పటికీ నాటకములో సన్నివేశాలు లతో వాటిని లెక్కచేయకుండా నాటకలను వీక్షించారు. కార్యక్రమంలో నా ట్యాచార్యుడు కృష్ణమూర్తి, రవీంద్రతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాంస్కృతిక శాఖ వారిచే, పౌరాణిక నాటకోత్సవాలు...



కూడేరు మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వం ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం మహాశివరాత్రి పురస్కరించుకుని, గొప్పపౌరాణికనాటకోత్సవములు రాష్ట్ర ప్రభుత్వం పౌరాణిక నాటక కళాకారుల ఆధ్వర్యము నందు పలు గ్రామాలలో ప్రదర్శించడం జరుగుతున్నది, ఈ సందర్భంగా శనివారం రాత్రి జల్లెపల్లి గ్రామం నందు 9.30 నిమిషములకు ప్రారంభించారు ఇందులోపౌరాణిక నాటకములు పాన్పు శీను, సుభద్ర రాయబారం, భవాని శీను, చాకలి తిప్పుడు, తలారి రాముడు, రామాంజనేయ యుద్ధం, హరిచంద్ర వారణాసి శీను పౌరాణిక నాటకాలు ప్రదర్శించడం జరిగినది, నాటకములను చూడడానికి చుట్టపక్కల గ్రామాల నుండి ప్రేక్షకులు కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఈ సందర్భంగా పౌరాణిక నాటక కళాకారులు మాట్లాడుతూ, ఎన్డీఏ కూటిమి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మహాశివరాత్రులు పురస్కరించు కొని పౌరాణిక నాటకోత్సవములు ప్రదర్శించడం ఎంతో సంతోషకరమైన విషయమని, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక అభినందనలు కళాకారులు తెలిపారు, పౌరాణిక నాటకాలు కనుమరుగవుతున్న ఈనాటి కాలంలో నాటక కళాకారులు ఎంతోమంది కూడేరు మండల వ్యాప్తంగా ఉన్నారని వారు తెలిపారు, నాటకములన్నియు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి, పౌరాణిక నాటక కళాకారులంతా రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పౌరాణిక నాటక నిర్వాహకుడు మస్తాన్, టైలర్ వెంకటేష్ విలేకరులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు, ముద్దులాపురం గోవిందు, గోపాల్, సి,విశ్వనాథ్, హార్మోనిస్టులు పాల్గొన్నారు.

## శ్రీ గుంటి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆమె స్వామి వారిని దర్శించు కున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కారక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత భక్తులతో కలిసి ఆమె సహపంక్తి భోజనం కూడా చేశారు. ఉత్సవాల నేపథ్యంలో ఇక్కడ ఎడ్ల పోటీలు నిర్వహించారు. అక్కడ పోటీలకు వచ్చిన రైతులను పలుకరించారు. ఏ ప్రాంతం నుంచి వచ్చారు.. పోటీల్లో పాల్గొంటున్న ఎడ్ల గురించి ఆరా తీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మాఘమాసంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆ స్వామి వారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఇతర పెద్ద ఎత్తున ఉత్సవాలను నిర్వహించిన వారిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నర్స నాయుడు గాండ్ల విశాలాక్షి, రామలింగారెడ్డి మండల కన్వీనర్ పాండు గేట్ కృష్ణారెడ్డి బాలకృష్ణ కోటంక జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల అన్నదాన సత్రం నిర్మాణానికి భూమి పూజ



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలో ప్రసిద్ధి గాంచిన జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం దగ్గర బ్రాహ్మణుల అన్నదాన సత్రం నిర్మాణం కోసం ఆదివారం కూడేరు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రవీణ్ స్వామి మాట్లాడు తూ.. సత్రం నిర్మాణం కూ 30 లక్షల వ్యయం తో చేపట్టా దలిచాము అని దీనికి బ్రాహ్మనులు సహాయ సహకారాలు అందిచలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రవీణ్ స్వామి, శివా స్వామి,ప్రసాద్ స్వామి, సుధాకర్, బసన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప పెద్ద కొండకు నిప్పు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని బెలుగుప్ప గ్రామ సమీపంలో ఉన్న పెద్ద కొండకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో రెండు రోజులుగా కొండలో మంట మండుతూనే ఉందని, కొండలో ఉండే విలువైన అటవీ సంపద, వృక్ష సంపద దగ్దమవుతుందని, చుట్టుప క్కల గ్రామాల ప్రజలు మంటలను అదుపు చేస్తున్నట్లు బీట్ అధికారి పెద్దన్న తెలిపారు.

## రెండో రోజు కొనసాగిన ఇంటింటి చెత్త సేకరణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పలు కాలనీల్లో రెండో రోజు ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. ఆదివారం పంచాయతీ కార్యదర్శి పారిశుధ్య కార్మికుల చేత పట్టణంలోని పలు పరిసర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలోని మూగ బసప్ప కట్ట, బళ్లారి రోడ్డు, కామన్న కట్ట, పార్క్ ఆంజనేయ స్వామి ఏరియా, గాంధీచౌక్, మాల వీధి తదితర కాలనీల్లో పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతను మెరుగుపరచడం, చెత్తను సమర్థవంతంగా నిర్వహించడంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు. తమ ఇళ్లల్లో ఉన్న తడి, పొడి చెత్తను ప్రజలు పంచాయితీ సిబ్బందికి అందించి సహకరించాలని సూచించారు. చెత్తాచెదారంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా పోగుచేసే పంచాయతీ సిబ్బందికి అందించి, పారిశుద్ధ్యం మెరుగుకు తమ వంతు బాధ్యత తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మేస్త్రీలు రామాంజనేయులు, జైనుసాబ్, చిన్న రామాంజనేయులు, నాగరాజు, మహేష్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలు

### - ఎంఈఓ తిప్పే స్వామి

### విద్యార్థులకు బహుమతులు అందించిన ఎస్కే చారిటబుల్ ట్రస్ట్



కుందుర్పి, మేజర్ న్యూస్ : సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులలోని సృజనను వెలికి తీయడానికి మండల స్థాయిలో నిర్వహించిన పిల్లల పండుగ పోటిలలో విజేతలకు ఎంఈఓ తిప్పేస్వామి, ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఎస్కే లెనిన్ బాబు, ఏపీటీఎఫ్ నాయకుడు తిమ్మప్పలు ఆదివారం నాడు బహుమతులను అందజేశారు. కుందుర్పిలోని కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో జరిగిన బహుమతుల ప్రదాన కార్యక్రమం ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ దిలీప్ అధ్యక్షన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ తిప్పేస్వామి మాట్లాడుతూ విద్యార్థులే రేపటిసమాజ నిర్మాతలని, ఒత్తిడికి గురికాకుండా ఆట, పాటలతో హాయిగా చదువుతూ విలువలతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. లెనిన్ బాబు తన తల్లిదండ్రుల జ్ఞాపకంగా విలువల బడులను ఏర్పాటు చేసి విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడం, ఎంతోమంది ప్రముఖుల ప్రశంసలను విలువల బడులు పొందడం అభినందనీయమన్నారు. ఏపీటీఎఫ్ నాయకుడు తిమ్మప్ప మాట్లాడుతూ సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ మండల వ్యాప్తంగా స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, మొక్కలు నాటడం, విలువల బడులను ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా వుందని, కుందుర్పిలో ప్రారంభమైన విలువల బడులు ఇంతింతై వటుడింతై అన్నట్టుగా విస్తరిస్తూ అందరికీ స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు. ఎస్కే లెనిన్ బాబు మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలే కాకుండా ఆటలు, పాటలు, కళలు కూడా చదువేనని, తల్లిదండ్రులు తమ పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. తమ పిల్లలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమాజ చారిటబుల్ ట్రస్ట్కు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ముఖ్యులు టి రాజు, జగదీష్, దిలీప్, మీన, ఉమాదేవి కోఆర్డినేటర్లు రఘువీరా, శ్రీకాంత్, ప్రభుత్వ ఉపాధ్యా యులు నింగప్ప, విలువలబడి ఉపాధ్యాయులు నాగరాజు, మర్రిస్వా మి, గిరిప్రసాద్, హనుమంతరాయుడు, లక్ష్మీతో పాటు సాయి, మంజు, ప్రసాద్, అఖిల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. బహు బహుమతుల ప్రదానానికి ముందు పోటీలలో విజేతలైన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## గ్రూప్ - 2 పరీక్ష కేంద్రాలను పరిశీలించి బందోబస్తును సమీక్షించిన జిల్లా ఎస్పీ

▸▸ మొదటి పేజీ తరువాయి

పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పూర్తయ్యేవరకూ అందరూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు మరియు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు గ్రూప్ 2 పరీక్షలు కొనసాగాయి.

## సింహ వాహనంపై బుగ్గ రామలింగేశ్వరుడు



తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి శివరాత్రి మాఘమాస బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలోగోవ రోజు ఆదివారం బుగ్గ రామలింగేశ్వర స్వామి సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా అర్చకులు స్వామివారికి అర్చనలు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పుష్కలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. భారీ ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## భోగ భాగ్యాల ప్రధాత..

# భోగేశ్వరుడు..!



### భక్తుల పాలిట కొంగుబంగారం

### కార్తీక మాసంలో లక్ష దీపోత్సవం

### మాఘమాసంలో కల్యాణోత్సవం

### శివరాత్రిన గ్రామోత్సవం

**పామిడి, మేజర్ న్యూస్ :** రాయలసీమలో ప్రసిద్ధిగాంచిన శివాలయాలలో పామిడి భోగేశ్వర స్వామి ఆలయం కూడా ఒకటి. ఈ ఆలయం 14 శతాబ్ధంలోని చోళుల రాజులు కాలంలో నిర్మింత మైందని పట్టణంలోని పూర్వీకులు చెబుతుంటారు. ఈ భోగేశ్వరున్ని పూజిస్తే వారి ఇంట భోగభాగ్యాలు వెదజల్లుతాయని భక్తులు విశ్వసిస్తారు. అందుకే నిత్యం అభిషేకాలు, ప్రత్యేక పూజలుతో ఆ దేవాలయం విరాజిల్లుతోంది. చోళులు పరిపాలిస్తున్న కాలంలో నాటి పినాకిని నది (పెన్నానది) తీరాన భోగేశ్వరుని లింగంను అగస్థేశ్వరుడు ప్రతిష్ఠించినట్లు పెద్దలు చెబుతుంటారు. ఈ లింగం ఇసుక రేవులలో కూరుకుపోయి పుట్టలో ఉండి పోయింది. రోజూ ఓ ఆవు పుట్టలోకి పాలు విడిచి ఇంటికి వచ్చేదని, ఓ రోజు దైవం ఆవు యజమానికి కళలో వచ్చి తాను పుట్టలో ఉన్నాను, పుట్టను పెకలించి ఆలయం నిర్మించమని ఆదేశించాడట. మరుసటి రోజు గ్రామస్థులతో వెళ్లి పుట్టను పెకలిస్తే పుట్టయందు గల శివలింగంకు పాముముడి వేసుకొని ఉందట. అప్పుడు గ్రామస్తులు ఆశ్చర్యపోయి కలలో చెప్పిన మేరకు దేవాలయం నిర్మించారని పెద్దలు తెలియజేస్తుంటారు. నాటి నుంచి నేటి వరకూ ఆ భోగేశ్వరుడు విశేష పూజలందుకుంటూ వస్తున్నారు. ప్రతి సోమవారం పదుల సంఖ్యలో ఏకవార రుద్రాభిషేకం, పంచామృతాభిషేకాలు, ఆకు పూజలు, అర్చనలు, తదితర విశేష పూజలు నిర్వహిస్తున్నారు. కార్తీక, మాఘమాసాలలో భక్తులు ఎక్కువగా తరలివచ్చి మరిన్ని ప్రత్యేక పూజలు చేపడతారు. కార్తీక, మాఘమాసం, శివరాత్రి రోజున వివిధ పూజలు నిర్వహిస్తారు. భక్తులకు భోగభాగ్యాలు ప్రసాదించి భక్తుల పాలిట కొంగుబంగారంగా నిలిచారని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**పామిడికి పేరు ఎలా వచ్చిందంటే**

చోళుల పాలనలో పామిడిని శేషగ్రంధిపురం, రుషింగపురంగా పిలిచేవారట. లింగంకు పాముముడి వేసుకొని ఉండడంతో పాముముడిగా మారింది. నాడు పాముముడి అని పిలుస్తూ నేడు పామిడిగా పిలువబడుతోంది.

### కార్తీక మాసంలో లక్షదీపారాధన

ప్రతి ఏడాది కార్తీక మాసంలో పౌర్ణమి రోజున లక్ష దీపారాధన నిర్వహిస్తారు. పట్ట ణంతో పాటు వివిధ గ్రామాల నుంచి మహిళలు ఇళ్ల వద్ద నుంచి నూనె, ఒత్తులు తెచ్చి ఆలయ ప్రాంగణంలో కార్తీక పౌర్ణమినాడు లక్ష దీపారాదన చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ దీపాల కాంతులతో ఆలయ ప్రాంగణం ఎంతో అందంగా కనువిందు చేస్తూ నేత్రపర్వంగా ఉంటుంది.

### ఘనంగా మాస శివరాత్రి వేడుకలు

భోగేశ్వరస్వామి ఆలయంలో ప్రతి నెలా మాసశివరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతాయి. ఈ వేడుకలు సాయంత్రం నుంచి రాత్రి వరకూ కొనసాగుతాయి. స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పూజానంతరం ప్రసన్న పార్వతీ సమేత భోగేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి, పల్లకీలో ఉంచి ఆలయం చుట్టూ శివనామస్మరణలతో ప్రాకారోత్సవం నిర్వహిస్తారు. ఈ వేడుకలు జరిపించిన దంపతులకు స్వామి వారి శేషవస్త్రాలు అందజేసి వారిని వేదపండితులు ఆశీర్వదిస్తారు.



### మాఘమాసంలో కల్యాణోత్సవం

మాఘమాసంలో భోగేశ్వరునికి ప్రతి రోజూ అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతి సోమవారం పెద్దఎత్తున అభిషేకాలు చేస్తారు. శివదీక్షాభక్తులు, ఆయల కమిటీ, భక్తుల ఆధ్వర్యంలో ప్రసన్న పార్వతీ భోగేశ్వరస్వామి కల్యాణోత్సవం వేడుకలు కన్నుల పండుగగా జరుపడం విశేషం. కల్యాణోత్సవం అనంతరం వేలాది భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

### శివరాత్రి రోజు స్వామి గ్రామోత్సవం

శివరాత్రిని పురస్కరించుకొని స్వామి వారికి వేకువజామున నుంచే విశేష పూజలు నిర్వహిస్తారు. గణపతి పూజ, పుణ్యహవాచనం, మహాన్యాస పూర్వక ఏకాదశ, ఏక వార రుద్రాభిషేకాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల గుండా మంగళవాయిద్యాలతో ఎంతో వైభవంగా గ్రామోత్సవం నిర్వహిస్తారు.



### ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం :

**- క్రిష్టయ్య, ఈఓ, పామిడి.**



భోగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాము. అందులో భాగంగా వివాహ వేడుకలు జరుపుకునేం దుకు వచ్చే భక్తులకు అవసరమైన మరుగుదొడ్లు, ప్రత్యేక గదుల నిర్మాణం చేపట్టాము. ఆలయ రాజగోపురం నిర్మాణం జరుగుతోంది. భక్తులు ఎంతగానో తోడ్పాటునందించడం సంతోషకరం.

### శివరాత్రికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి

**- రామేశ్వర శర్మ, అర్చకులు, పామిడి.**



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగనున్నాయి. ప్రత్యేక పూజలు అనం తరం స్వామి దర్శనం ఉంటుంది. రాత్రి ప్రత్యేకంగా వివిధ పుష్పాలతో అలంకరించిన వాహనంలో స్వామి వారి ఉత్సవ విగ్రహంను గ్రామోత్సవం నిర్వహిస్తారు.



## పురంలో లాంఛనంగా బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూమ్ ప్రారంభం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ కు సమీపాన పరిగి బస్టాండుకు ప్రవేశించే కేఎల్ రోడ్డులో ఆదివారం బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూం లాంచనంగా గొప్ప ప్రారంభం జరిగింది. భవనం యజమానులు రాజేష్, కిరణ్ , సంస్థ డిస్ట్రిబ్యూటర్లు శ్రీనివాస్, సుహేల్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి జ్యోతి ప్రజ్వలన గావించి షో రూమ్ ను ప్రారంభించామని తెలిపారు. ఈ శుభ సందర్భంలో మార్చి నెల 1 నుండి వినియోగదారులకు ప్రతి రూ.5వేల కొనుగోలుపై ఒక కూపన్ ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. కోటి రూపాయల విలువ గల లక్కీ డ్రా లో వివిధ రకాలైన బహుమతులు అందిస్తామని షోరూమ్ మేనేజర్లు మారుతి, విజయ్ పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ షోరూమ్ హిందూపురం పట్టణంలో 150 షో రూమ్ గా ప్రారంభించినందుకు హర్షిస్తున్నామని తెలిపారు. తమ షోరూమ్ లో కొనుగోలు చేసిన వినియోగదారులకు సరసమైన ధరలకు ఎలక్ట్రానిక్స్ వస్తువులు అమ్మకాలు సాగిస్తున్నట్లు తెలిపారు. వాషింగ్ మిషన్లు, ఫ్రిడ్జ్ లు, టీవీలు, ఏసీలు తదితర గృహాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్స్ సరుకులు అమ్మకాలు జరుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, వినియోగదారులు, షో రూమ్ సబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## కంటికి కనిపించే బోర్డు ప్రథమ చికిత్స కేంద్రం

▸▸ మొదటి పేజీ తరువాయి

మూడు నాలుగు క్లినిక్ లు ఏర్పాటు చేసుకొని ఒక సమయంలో ఒక చోటికి చేరుకొని ఒక్కోరు ఒకల రాత్రి 10 గంటల పైన అబార్షన్లు చేస్తున్నారు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ సమాచారం వెలుగులోకి వచ్చింది. ఇంకా కొన్ని క్లినిక్స్ తనఖిలు చేసిన తరువాత పూర్తి సమాచారం రాబోవు రోజుల్లో తెలియజేస్తామని వైద్యులు స్వరూప రెడ్డి నవీన తెలిపారు.

### మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆర్ఎంపీల సమావేశం

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆర్ఎంపీల సమావేశం శనివారం ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు డాక్టర్ స్వరూప రెడ్డి నవీన ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 60 ప్రథమ చికిత్స క్లినిక్స్ ఉన్నాయి అందులో 15 మంది ఆర్ఎంపీలు పాల్గొన్నారు . ఇటీవలే తనిఖీలు చేసిన వైద్య సిబ్బందికి రాజకీయ ఒత్తిడి రావడం అర్ధరాత్రి వరకు వైద్యులకు ఫోన్లో బెదిరింపులు చేశారని వైద్యులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ మీరు చేస్తున్నది తప్పు అని చెప్పే వైద్యుల మీదే ఇంత దారుణంగా మాట్లాడడం మొదలుపెట్టారు .ఒక ప్రథమ చికిత్స కేంద్రానికి సంబంధించిన వైద్యురాలి భర్త .తనిఖీలు చేస్తున్న వైద్యాధికారులు వారి గృహాన్ని చేరుకునే వరకు ఫాలోయింగ్ చేసుకుంటూ వెళ్ళారు.అంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి? ఓ జిల్లాకు సంబంధించిన ఆరోగ్యశ్రీ డైరెక్టర్ పేరు మీదుగా లెటర్ ప్యాడ్స్ ముద్రించి మరి ఉపయోగించుకుంటున్నాడు ఒక మేధావి. ఈ విషయం ఆరోగ్యశ్రీ డైరెక్టర్ కి తెలుసో తెలియదో మరి. ఆర్ఎంపీ డాక్టర్లకు మండల వ్యాప్తంగా ఎంత పవర్ ఉందో అర్థం అవుతుంది. ఎంత మందికి ప్రాక్టీస్ సర్టిఫికెట్స్ ఉన్నాయో లేదో కూడా ఎవరికి తెలియదు. అయితే వాళ్ల దగ్గర ఉన్న సర్టిఫికెట్లు ఒక వారంలో అందిస్తామని 15 మంది తరపున ఆర్ఎంపీల మండల అధ్యక్షుడు తెలియజేశాడు. మిగిలిన ఆర్ఎంపీల సమాచారం రహస్యంగానే ఉండిపోయింది . అయితే వాళ్లందరికీ క్లినిక్స్ ఉన్నాయి వారిలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్లినిక్స్ అన్ని శాఖల అధికారులు వాటికి సర్టిఫికెట్లు ఉన్నాయా లేదా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వారి వివరాలు సేకరిస్తే తప్ప. ప్రథమ చికిత్స కేంద్రం వెనకాల జరుగుతున్న వచ్చిరాని వైద్యం పై ఉన్నతాధికారులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు తెలియజేస్తే తప్ప వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేయలేం.


SRI BALAJI POLY CLINIC
Dr. M. Sreedevi
R.No. 51850 M.B.B.S., M.D., S.P.M.,
Govt. Hospital Main Gate, HINDUPUR-515 201
Rx Name ........ Age ........ Sex ........ Date ........ 202....
© 94409 49084
నాగశ్రీ మెడికల్ & జనరల్ స్టోర్స్

## వైభవంగా అక్కమ్మ పరుష మహోత్సవం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి గ్రామంలో వెలసిన శ్రీ అక్కమ్మ దేవత పరస మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. శనివారం రాత్రి గొౌటుకూరు, కందుకూరు, రాచానపల్లి గ్రామాల నుంచి పన్నారపు గంపలు అమ్మవారి గుడికి చేరాయి. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు బయలు గుడి దగ్గర అమ్మవారు కొలువు తీరి భక్తులకు దర్శనం ఇచ్చారు. రాచానపల్లి,అక్కంపల్లి, కొడిమి, సిండికేట్ నగర్, గొౌటుకూరు, కందుకూరు తదితర గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గుడికట్టువారు, గ్రామపంచాయతీ వారు గుడి పరిసరాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టారు.దాతలు భక్తులకు భోజనం,మజ్జిగ, తాగునీరు అందించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా అనంతపురం రూరల్ పోలీసులు తగిన రక్షణ ఏర్పాట్లు చేశారు.

## పిఎండిఎస్ పంటలతో రైతుకు అధిక ఆదాయం



గుడిబండ మేజర్ న్యూస్, మండల పరిధిలోని చిగతూర్పి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతు అంబిక పొలంలో శుక్రవారం పీఎండిఎస్ విత్తనాలతో పాటు 25 రకాల జీవవైవిధ్య పంటలను ఘనజీవామృతంతో కలిపి విత్తనాలను సిబ్బంది రైతుతో కలిసి విత్తారు. ఈ సందర్భంగా డివిజన్ ఇంచార్జ్ రమేష్ మాట్లాడుతూ, రైతులు ఋతువులకు ముందే పిఎండిఎస్ పంటలు వేసుకోవడం ద్వారా రైతుకు అధిక ఆదాయం రావడంతో పాటు నేల సారవంతంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర డివిజన్ ఇంచార్జి రమేష్, యూనిట్ ఇంచార్జి హనుమంత్రాయప్ప, ఐసిఆర్పి లు లలిత, రైతులు తదితరులు పాల్గొన్నా రు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

చెన్నై కొత్తపల్లి, మేజర్ న్యూస్ : మండలంలోని మేడాపురం గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో ,1997-98 నుండి2001-02 బ్యాచ్ కు చెందినపూర్వపు విద్యార్థులు అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదిక మీద ఘనంగా జరుపుకున్నారు.అప్పుడు వారికి చదువు నేర్పిన ఉపాధ్యాయులు విద్యార్థులు కుటుంబ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా విద్యను బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు ఒకరినొకరు కరచాలను చేసుకుంటూ నాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుని వారి స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు తాము చదివిన పాఠశాలకు ఎంతో కొంత మంచి చేయాలన్న ఉద్దేశంతో వారు రేకుల షెడ్డు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు పూర్వపు విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసిఅందరూ సహపంక్తి భోజనం చేశారు సాయంత్రం వరకు వారు కుషి కుషీగా కాలక్షేపం చేశారు అనంతరం గురువులను ఘనంగా ఊరేగింపుగా తీసుకువెళ్లి వారి స్వగ్రామాలకు చేర్చారు.

## పలువురు తెదేపాలో చేరిక



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మనూరు గ్రామానికి చెందిన పలువురు వైసిపి పార్టీ ని వీడి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో చేరారు. స్థానిక పట్టణం లోని బాలాజీ నగర్ లో తెదేపా పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం వారు తెదేపా లోకి చేరారు. నాయకులకు గుండుమల తిప్పేస్వామి పసుపుకండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, యూనిట్ ఇంచార్జి లక్ష్మీపతి, బూత్ ఇంచార్జి లక్ష్మి నరసప్ప, ఆనంద స్వామి, అనిల్, నరసింహ మూర్తి, శివ లింగ గౌడ్, దళప్ప, డీలర్ రాజేష్, నాయకులు లక్ష్మీనారాయణప్ప, నరసప్ప, ముత్తన్న, నరసింహమూర్తి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం రాచాను పల్లి గ్రామంలో అక్కమ్మ అమ్మవారి పరుస సందర్భంగా సర్పంచ్ బండ ఆంజనేయులు ఆధ్వర్యంలో భక్తాదులకు ఆదివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండ ఆంజనేయులు మాట్లాడుతూ ఎండ వేడిని దృష్టిలో ఉంచుకొని అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఉచితంగా చల్లని మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. దాదాపు 1000 లీటర్ల మజ్జిగను భక్తులకు పంపిణీ చేశామని తెలిపారు.






తిమ్మమాంబ మూలవిరాట్, శ్రీ తిమ్మమాంబ, బాల వీరయ్య ఉత్సవ మూర్తులు, తిమ్మమాంబ ఆలయం, శివ ఘాట్

## శ్రీ తిమ్మమాంబ మహా శివరాత్రి ఉత్సవాలు

**- 25న రథోత్సవం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్.**

**- 26న మహాశివరాత్రి జాగరణ మహోత్సవం సందర్భంగా శ్రీ తిమ్మమాంబ చరిత్ర బుర్రకథ**

**- ప్రపంచంలోనే అతి పెద్ద మర్రి వృక్షం - గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించిన మర్రి వృక్షం**

**నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ :** మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని తిమ్మమ్మ మర్రిమాను వద్ద తిమ్మమాంబ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు వెంకటనారాయణ, శ్రీనివాసులు, నారాయణస్వామి, సర్పంచ్ విష్ణుమూర్తి, చౌదరి, ఇతర కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ సత్యసాయి జిల్లా నంబులపూలకుంట మండలం లోని గూటిబైలు గ్రామంలో తిమ్మమ్మ మర్రిమాను వెలిసింది. ఈ మర్రి చెట్టు ఒకే ఖండంతో దాదాపు 8 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ చెట్టుకు తిమ్మమ్మ అనే ఆవిడ గుర్తుగా పేరు పెట్టారు. 1989 లో ప్రపంచంలోనే అతిపెద్ద మర్రిచెట్టుగా గిన్నిస్ రికార్డు సాధిం చింది. ప్రస్తుతం 6,8 69 ఊడలతో ఎనిమిదిన్నర ఎకరాల్లో విస్తరించింది. ఈ మర్రిచెట్టుకు దాదాపు 660 సంవత్సరాల చరిత్ర ఉంది. మర్రి మాను కిందికి వెళ్తే.. ఏదో అరణ్యంలోకి వెళ్లిన అనుభూతి కలుగుతుంది. అడుగడుగునా ఓ మర్రి ఊడ కనిపిస్తుంది. ప్రతీ ఊడ చెట్టు మొదలు గానే అనిపిస్తుంది. తిమ్మమ్మ సతీ సహగమనం చేసిన చోట నాటబడిన ఒక గుంజ (కట్టె) ఈరోజు ఇంత పెద్ద మర్రిమానుగా వృద్ధి చెందిందని భక్తులు భావిస్తారు. పిల్లలు లేని దంపతులు మర్రి వృక్షానికి పొడుపులు కట్టి పూజలు చేయడం వల్ల పిల్లలు కలుగుతారు అని భావిస్తారు. ప్రతి మహా శివరాత్రికి ఇక్కడ పెద్ద జాతర జరుగుతుంది.తిమ్మమ్మ సతీ సహగమనం చేసిన చోట నాటబడిన ఒక గుంజ (కట్టె) ఈరోజు ఇంత పెద్ద మర్రి మానుగా వృద్ధి చెందిం దని భక్తులు భావి స్తారు. తిమ్మమ్మ మర్రిమాను ను 1992లో అటవీ శాఖ అధీనంలోకి తీసుకుంది. మర్రిమాను అభివృద్ధిలో భాగంగా ఆలయం వద్ద ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ రూ.34 లక్షలతో అతిథి భవనం, అట వీశాఖచే వన్యప్రాణుల సంరక్షణ షెడ్డు, రూ.12 లక్షలతో శివఘాట్ నిర్మించారు. తిరుపతి తిరుమల దేవస్థానం వారు వెంకటేశ్వరాలయం నిర్మాణం చేపట్టారు. ఈ చెట్టు క్రింద తిమ్మమ్మ గుర్తుగా చిన్న గుడి ఉంది. అక్కడ వున్న శిలా ఫలకం మీద “తిమ్మమ్మ 1394 లో శెట్టి బలిజ శెన్నాక్క వేంకటప్ప, మంగ మ్మలకు జన్మించింది. 1434 లో సతీ సహగమనం చేసింది” అని ఇక్కడి పురాణాలు చెబుతు న్నాయి.

### ప్రత్యేకతలు..

మర్రి వృక్షానికి చాలా ప్రత్యేకతలు ఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. పిల్లలు లేని దంపతులు ఇక్కడ పూజ చేయడం వల్ల వల్ల పిల్లలు కలుగు తారని చాలామంది నమ్మకం. అయితే ఇక్కడ మరో ప్రత్యేకత గా.. ఈ చెట్టుపై ఏ పక్షీ మల విసర్జన చేయదు సాయంత్రం ఆరు దాటాక.. ఈ మహా వృక్షంపై పక్షులేవీ ఉండవని ఇక్కడివారు చెబుతుంటారు. ఈ చెట్టు కాల క్రమేణా పర్యాటక ప్రదేశంగా మారిపోయింది. ఇక్కడ పర్యాటకుల కోసం విశ్రాంతి కుటీరాలు, భవనా లను కూడా నిర్మిం చారు. తిమ్మమాంబ ఘాట్‌లో నిర్మించిన గదులు పర్యాటకు లను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఈ మహావృక్షాన్ని వీక్షించేందుకు కేవలం రెండు తెలుగు రాష్ట్రా ల ప్రజలు మాత్రమే కాకుండా కర్నాటక, తమిళనాడు తదితర రాష్ట్రాలతో పాటు విదేశీయులు కూడా తరలి వస్తుంటారు.

### 25 నుంచి తిమ్మమాంబ ఉత్సవాలు ప్రారంభం

మహాశివరాత్రి పర్వదినసందర్భంగా గా ఆలయం వద్ద ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 25వ తేదీన తిమ్మమాంబ రథోత్సవం నిర్వహిస్తున్నామని.. ఈ రథోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంట వెంకటప్రసాద్ హాజరుకానున్నారని వివరించారు. 26న శివరాత్రి పర్వదిన జాగంణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అందులో భాగంగానే రాత్రి తిమ్మమాంబ చరిత్రను బుర్రకథ రూపంలో భక్తులకు వివరించడం జరుగుతోంది. 27న అమ్మవారి ఆలయం వద్ద భక్తాదులు మొక్కులు తీర్చడం పూజలు నిర్వహించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

### కదిరి నుంచి తిమ్మమ్మ మర్రి మానుకు ప్రత్యేక బస్సులు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈనెల 25 నుంచి 27 తేదీ వరకు నంబల పూలకుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను వద్దకు ప్రత్యేక బస్ సర్వీసులు నడపనున్నట్లు కదిరి ఆర్టీసీ డిపో మేనేజర్ మైనుద్దీన్ తెలిపారు. అమ్మవారి ఉత్సవాల సందర్భంగా భక్తాదులు అధిక సంఖ్యలో వెళతారని భక్తులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే కొక్కంటి క్రాస్ నుంచి సైతం తిమ్మమ్మ మర్రిమాను వద్దకు బస్సులను నడపడం జరుగుతుందని డిఎం వివరించారు.

### చురుగ్గా ఏర్పాట్లు

తిమ్మమామ ఉత్సవాలకు హాజరయ్యే భక్తాదుల సౌకర్యార్థం ఆలయం వద్ద ఇప్పటికే చురుగ్గా ఏర్పాట్లు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. భక్తులకు తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించడం తో పాటు ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోండి

**- పీఎంజేఏవై చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ప్రధానమంత్రి అనుచిత్ జాతి అభ్యుదయ యోజన (పీఎంజేఏవై) పథకం కింద రాప్తాడు నియోజకవర్గంలో పలువురు మహిళలకు రుణాలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే సునీత తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం అందజేశారు. అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు మండలాల్లోని షెడ్యూల్ కులాల లబ్ధిదారులకు పీఎంజేఏవై పథకం కింద 8మందికి 12లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఇందులో ప్రతి యూనిట్ కు 50 వేల రూపాయల సబ్సిడీ ఇవ్వనున్నారు. యూనిట్ మొత్తం విలువలో 10శాతం లబ్ధిదారుడు చెల్లించగా.. తక్కిన మొత్తాన్ని యూనిట్ విలువను బట్టి రుణం రూపంలో అందిస్తారు. ఈ రుణం మొత్తాన్ని సున్నా వడ్డీతో 24వాయిదాలలో లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుంది. రుణాల లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళా సంఘాలను ఏర్పాటు చేశారని.. ఇది వారిని స్వయం ఉపాధి వైపు నడిపించడమే కాకుండా ఎన్నో రకాలుగా ఉపయోగపడుతోందన్నారు. సంఘాలలోని షెడ్యూలు కులాల మహిళల అభ్యున్నతి కోసం సున్నా వడ్డీతో, సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేశారన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఈ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. షెడ్యూల్ కులాల వారికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, టిడిపి మండలాల కన్వీనర్లు, ఐకెపి అధికారులు పాల్గొన్నారు.

## మాఘ మాసంలో ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు..



రామగిరి మేజర్ న్యూస్: మండలం కేంద్రంలో కొలువై ఉన్న ఎల్లమ్మ తల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో మాఘమాసం సందర్భంగా ఆదివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెంగళూరుకు చెందిన గీత చంద్ర దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఆకు పూజలు నిర్వహించి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఎల్లమ్మ అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా ఒడిబియ్యాన్ని సమర్పించారు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పూజారి చల్లగుండ్ల రామకృష్ణ తెలిపారు

## మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తు : ప్రిన్సిపల్ సర్వేశ్వరి

రామగిరి( మేజర్ న్యూస్ ) మండలంలోని కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ లో ఆరవ తరగతిలోప్రవేశ కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సర్వేశ్వరి ప్రకటనలో తెలిపారు ఫిబ్రవరి 25 నుండి అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతు%శీ%దని పేర్కొన్నారు అప్లికేషన్లు స్వీకరించడానికి మార్చి 31న ఆఖరి తేదీ నిర్ణయించడం జరిగింది అన్నారు ఏప్రిల్ 20న అడ్మిషన్ టెస్ట్ ఉంటుందని అన్నారు ఆసక్తికర విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వరి అన్నారు.

## సీమంతం కార్యక్ర మానికి హాజరైన మాజీ మంత్రి పల్లె



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండలంలోని గొల్లవారి పల్లి కి చెందిన మండల టిడిపి కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర , శెట్టి వారి భారతి కోడలు స్వప్న సీమంతం కార్యక్రమానికి ఆదివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. సీమంతం కార్యక్రమంలో నిండు గర్భిణీ స్వప్న ను అక్షింతలతో ఆశీర్వదించి, చీరను బహుకరించారు. అక్కడికి విచ్చేసిన జయచంద్ర కుటుంబ సభ్యులు,కుమారుడు కిరణ్ ,వారి బంధు మిత్రులను మండల టిడిపి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఆప్యాయంగా పలకరించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జీవించాలని గర్భిణీ స్వప్న ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీర్వదించారు.

## తనకల్లు మండల భాజపా కమిటీ ఎన్నిక



తనకల్లు,మేజర్ న్యూస్ :భారతీయ జనతా పార్టీ తనకల్లు మండల అధ్యక్షుడు బాబు రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి హాజరయ్యారు. మండల కమిటీ ప్రధాన కార్యదర్శి గా సురేంద్ర, జయచంద్ర, మండల ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, శంకర్ రెడ్డి, వెంకట్రాయప్ప ,విద్యాసాగర్ రెడ్డి, మండల కార్యదర్శులుగా వెంకట రమణ, భారతి, జానకిరామ్, కారుకూరి, కోశాధికారిగా నేసే. జానకిరామ్, మండల కార్యవర్గ సభ్యులుగా పాపిరెడ్డి, ఎల్లప్ప ను ఎంపిక చేశారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తాము అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి నారాయణ, మాజీ మండల అధ్యక్షుడు రాజన్న, మైనార్టీ మొత్తం జిల్లా ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## నేత్ర దాత కుటుంబానికి సన్మానం

**– నేత్ర దానం చేసిన పూజారి రామాంజనేయులు – విశ్వ దీప సేవా సంఘం**



ధర్మవరం/ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్:ధర్మవరం పట్టణంలోని రామ్ నగర్ కు చెందిన పూజారి రామాంజనేయులు హఠాత్తుగా గుండెపోటు తో మృతి చెందగా, తన కళ్ళను నేత్రదానం చేసి, మానవతను చాటుకున్నారు. ఇందులో భాగంగా పూజారి రామాంజనేయులకు గుండెపోటు రావడం, మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తో సంప్రదించి నేత్రదానానికి అంగీకారం తెచ్చుకున్నారు. తదుపరి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ కుళ్లాయప్ప, కంటి రెట్రా వైల్ సెంటర్ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్, డైరెక్టర్ ఆపిల్ ఐ కేర్ ఆస్పత్రి డాక్టర్ జగన్మోహన్, రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ నరసింహులు, మోహన్ కృష్ణ, ఆలంబన జనార్ధన్, టెక్నీషియన్ రాఘవేంద్ర, విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకులు కోలమరం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నేత్రదానాలను స్వీకరించడం జరిగింది. నేత్రదానమునకు సహకరించిన కీర్తిశేషులు పూజారి రామాంజనేయులు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలను తెలుపుతూ వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సంఘం అధ్యక్షులు గాజుల సురేష్, సభ్యులు సుబ్రహ్మణ్యం , జుజారు రఘు, చంద్రశేఖర్ ,ప్రభాకర్ రెడ్డి, మాధవ, వెంకటేష్ ,నారాయణస్వామి, ధనుంజయ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# పరీక్షా వేళల్లో విద్యార్థులకు మన్‌కిబాత్

**– విద్యార్థులు టెన్షన్ వదిలి ఎగ్జామ్ రాస్తే మంచి ఫలితాలు – బీజేపీ పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్**



ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం బీజేపీ పట్టణ అధ్యక్షుడు జింకా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన్ కీ బాత్ కార్యక్రమం 257,258వ బూత్ ల నందు ప్రజలతో కలిసి వీక్షించడం జరిగినది అని బిజెపి పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అందులో భాగంగా వన్యప్రాణులను మనం సంరక్షించుకోవాలి, రానున్న పదవ తరగతి , ఇంటర్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు నరేంద్ర మోడీ వినూత్నంగా ప్రారంభించిన పరీక్ష పై చర్చ కార్యక్రమాన్ని అందరూ తప్పకుండా చూడాలి అని తెలిపారు. పరీక్ష రాసేటప్పుడు టెన్షన్ వదిలి ఆనందంగా ఎగ్జామ్ రాస్తే ఫలితాలు మరింత అద్భుతంగా ఉంటాయని మోదీ తెలియజేశారని చెప్పారు. క్రికెట్ అభిమానులు క్రికెట్ లో సెంచరీ కొడితే ఎంతో సంతోషంగా మనం ఆనందిస్తామో ,ఇటీవల ఇస్రో ఆధ్వర్యంలో 100వ రాకెట్ను విజయవంతంగా మనం పంపించడం జరిగినది అని,ఆ విషయాన్ని ప్రజలతో పంచుకోవడం జరిగిందన్నారు. క్రీడాకారుల యొక్క పోరాట పటిమ గురించి వారితో మాట్లాడించి సందేశాన్ని అందించడం జరిగినది అని తెలిపారు. ఈ సందర్భంగా దేశ ప్రజలను తాను ముందుండి నడిపిస్తున్న విశ్వ గురువు నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సాకే ఓబులేసు,బూత్ అధ్యక్షుడు భాస్కర్, మన్ కి బాత్ కార్యకర్త రామాంజి, శీలా ప్రసాద్, ఎల్లపు రామకృష్ణ,మామిళ్ల రంగయ్య , పురుషోత్తం, నరేష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం

**– ప్రతి గ్రామ ప్రజలు ముందుకు రావాలి – మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం అంటూ మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన తాడిపత్రి పట్టణమే కాదు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలు కూడా పరిశుభ్రంగా ఉంచాలని లక్ష్యంతో సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా మొదట స్వచ్ఛసజ్జలదిన్నె అనే కార్యక్రమంతో గ్రామాన్ని ఎంచుకున్నారు. టిడిపి మున్సిపల్ కౌన్సిలర్ల, మున్సిపల్ కార్మికులతో కలిసి ఆయన గ్రామంలో అపరిశుభ్రంగా పేరుకుపోయిన మురుగునీటి కాలువలు, చెత్త కుప్పలు, మట్టి కుప్పలను పరిశుభ్రం చేయించారు. అలాగే రహదారికి ఇరువైపులా అక్రమ కట్టడాలను ప్రజలు స్వచ్ఛందంగా తొలగించుకోవడంతో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు మొదట సజ్జలదిన్నె ఎన్నుకోవడం జరిగిందన్నారు. స్వేచ్ఛ సజ్జలదిన్నె అనే కార్యక్రమంతో గ్రామ పరిసరాలు పరిశుభ్రం చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామ ప్రజలకు స్వచ్ఛందంగా సహకరించారని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి గ్రామంలో చేపట్టడం జరుగుతుందని ప్రతి గ్రామ ప్రజలు ముందుకు రావాలని ఆయన కొరారు.

## ప్రధాన రహదారిపై కంకర రాళ్లు తొలగించండి



రొద్దం, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ సమీపంలో ప్రధాన రహదారి పై పడిన కంకర రాళ్లను తొలగించాలని వాహన దారులు కోరుతున్నారు. ట్రాక్టర్ల ద్వారా అధిక లోడుతో తీసుకువెళ్తున్న కంకర రాళ్లు రహదారిపై పడడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడాల్సి వస్తుంది. వాహనాలు అదుపు తప్పే ప్రమాదము ఉంది పెద్ద వాహనాలు కంకర రాళ్లపై వెళ్ళినప్పుడు మనుషుల మీదకి ఎగురుతున్నాయని అక్కడున్న వాళ్లు చెబుతున్నారు. సంబంధిత అధికారులు రహదారిపై ఉన్న కంకర రాళ్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ముగిసిన బ్రహ్మోత్సవాలు

హిందూ పురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో శ్రీ వేంకటరమణస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు స్వామి వారి బ్రహ్మ రథమును ఆదివారం దశమి రోజున యధాస్థానం కోట (తేరు షెడ్) లోకి చేర్చటంతో ముగిసిన రథోత్సవ వేడుకలు వచ్చే ఏడాది తేరు



పండుగతో శ్రీ వేంకట రమణస్వామి మరింత నయనానందకరంగా శుభాలను, ఆరోగ్య భాగ్యాల ను తీసుకు రావాలని భక్తులు భక్తి శ్రద్ధలతో కోరుకుంటున్నట్లు దేవాలయ అర్చకులు, కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన ప్రజలు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన్ కీ బాత్ కార్యక్రమం 78వ బూత్ నందు ప్రజలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ బిజెపి రాష్ట్ర నాయకులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ తెలియజేసిన విషయాలు ప్రజలకు వివరించారు. రానున్న పదవ తరగతి మరియు ఇంటర్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు నరేంద్ర మోడీ వినూత్నంగా ప్రారంభించిన పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని అందరూ తప్పకుండా చూడాలని పరీక్ష రాసేటప్పుడు టెన్షన్ వదిలి ఆనందంగా పరీక్ష రాస్తే ఫలితాలు మరింత అద్భుతంగా ఉంటాయని మోదీ తెలియజేశారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజలను తాను ముందుండి నడిపిస్తున్న భారత ప్రధాని నరేంద్ర కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు డాలేశ్వర్, శివప్ప, రవి, నరసప్ప, మంజు, ప్రతాప్, వినయ్, సాయి, గణేష్, దత్తు, గణేష్, జస్వంత్ , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## రైల్వే గేటు వద్ద యుద్ధ ప్రాతిపదికన నవీకరణ పనులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ నుండి పుట్టపర్తి వెళ్లే దారిలో గల రైల్వే గేటు వద్ద శనివారం నుండి చేపట్టిన నవీకరణ, మరమ్మత్తులు, సిగ్నలింగ్ పనులు, మెయింటెనెన్స్ ఆదివారం నాటికి పూర్తి అవుతాయని సంబంధిత రైల్వే అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా గల రైల్వే క్రాసింగ్ వద్ద గతంలో రైళ్ల రాకపోకల సమయంలో సిబ్బంది సిగ్నలింగ్, గేటు వేయడం తీయడం వంటి పనులు చేపట్టే వారిని ప్రస్తుతం ఆధునిక పద్ధతిలో యంత్రాల సహాయంతో ఆటోమేటిక్గా సిగ్నలింగ్, గేటు వేయడం తెరవడం చేయ డానికి అవసరమైన ఆధునిక పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు అందులో భాగంగా ముదిగుబ్బలోని ఈ గేటు వద్ద నూతన సిగ్నలింగ్ పరికరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు..రెండు రోజు లుగా చేపట్టిన ఈ పనులు, ఆధునిక సిగ్నలింగ్ పరికరాల ఏర్పాటు ఆదివారం నాటికి పూర్తి అవు తాయని, దశలవారీగా అన్ని రైల్వే గేట్ల వద్ద, ఈ విధానం అమలు చేయడం జరుగుతుంది అన్నారు. తద్వారా రైళ్ల రాకపోకల సమయం లో ట్రాఫిక్ ఇబ్బందులు తల ఎత్తవు అన్నారు. సోమవారం నుండి ఈ దారిలో రాకపోకలకు యధావిధిగా కొనసాగుతాయి తెలిపారు.

## తాగునీరు, గ్రామీణ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : రానున్న వేసవి కాలం లో మండల వ్యాప్తంగా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఎంపీడీవో పోలప్ప సూచించారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో ఎండా కాలం సందర్భంగా ఎండ వేడిమి ఎక్కువగా ఉంటుందని, ప్రజలు, పశువులకు తాగునీటి సమస్య ఎదుర్కోకుండా ఆ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు. సమావేశంలో ఉన్న అధికారులు ఆయా శాఖల ప్రగతిని తెలియజేశారు. ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి , జడ్పిటిసి రాధాబాయి, ఎండిఓ పోలప్ప , ఇతర మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గం లో ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. కొత్తచెరువు మండలంలోని బైరాపురం క్రాస్ సాయి నగర్ లో జరిగిన ఎస్టీ కుటుంబానికి చెందిన వివాహా కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమానికి విచ్చేసిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమలు అడిగి . అంతరం కొత్తచెరువు మండల కేంద్రంలోని సత్య సాయి బాబా భజన మందిరంలో ఎర్రబల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కేశప్ప సోదరుడి కుమారుడి వివాహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి చాకల సూర్యనారాయణ ,శ్రీ లక్ష్మి దంపతుల నూతన గృహప్రవేశానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఒడిసి మండల కన్వీనర్ జయ చంద్ర తన కోడలు స్వప్న శ్రీమంతం కార్యక్రమం గొల్లవారి పల్లిలో నిర్వహించగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గ్రామానికివెళ్లి ఆమెను ఆశీర్వదించారు. తెలుగుదేశం మండల కన్వీనర్ జయ చంద్ర స్వాగతం పలికారు.

## కృష్ణాపురంలో ఇంటింటి చెత్త సేకరణ

### పుట్టపర్తి డివిజన్ డిఎల్పిఓ కేశవరెడ్డి పరిశీలన

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పరిధిలోని కృష్ణాపురం గ్రామపంచాయతీలో ఆదివారం డిఎల్పిఓ కేశవరెడ్డి మరియు పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో భాగంగా ఇంటింటి కీ చెత్త సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ కేశవరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని ప్రతి పరిశుద్ధ కార్మికులు ఇంటింటి నుంచి చెత్త సేకరణ చేయాలని వీధుల వెంబడి శుభ్రంగా ఉంచుకొని పరిశుభ్రత పంచాయతీగా అందరూ కృషి చేయాలని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో డిఎల్పి కేశవరెడ్డి రెడ్డి పంచాయతీ కార్యదర్శి దాదా ఖలేందర్ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.



# లేపాక్షి వీరభద్రాలయంపై నిపుణుల కమిటీ నియమించాలని వినతి

### – చరిత్రకారుడు మైనా స్వామి



**లేపాక్షి,మేజర్ న్యూస్ :** లేపాక్షి వీరభద్రాలయం సముదాయానికి ఐక్యరాజ్యసమితి 'యునెస్కో' వారసత్వ కట్టడాల జాబితా లో శాశ్వతంగా చోటు సంపాదించడానికి ఒక నిపుణుల కమిటీని నియమించి–నివేదికను తయారు చేయించాలని ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాల శాఖ సంచాలకులు డాక్టర్ ఆర్ మల్లికార్జున కు విజ్ఞప్తి చేసినట్టు చరిత్రకారుడు మైనా స్వామి చెప్పారు. శనివారం విజయవాడ లో సంచాలకులు కలిసి నిపుణుల కమిటీ నియామకం అంశాన్ని చర్చించినట్టు చరిత్ర కారుడు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. లేపాక్షి వీరభద్రాలయ సముదాయాన్ని యునెస్కో వారసత్వ కట్టడాల తాత్కాలిక జాబితాలో చేర్చినట్టు 2023 మార్చి 30న యునెస్కో ప్రకటించింది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తదనుగుణంగా ఆలయంలోని నిర్మాణ విశేషాలు,అత్యున్నత శిల్ప సంపద, అత్యద్భుత తైలవర్ణ చిత్రాలు, ప్రపంచంలోనే పెద్దదైన రాతి నంది భారీ విగ్రహం వంటి విషయాలపై సమగ్ర అధ్యయనం చేసి నివేదికను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని మైనా స్వామి తన లేఖలో కోరారు. ఆసియాలో కెల్లా అతి పెద్దదైన వీరభద్ర స్వామి ఉగ్రరూపం తైలవర్ణ చిత్రం,నిలువెత్తు పద్మిని మహిళ సుందర శిల్పం,నేలను తాకని ఆకాశ స్తంభం,భిక్షాటన మూర్తి శివ అద్భుత శిల్పం,ఏడు పడగల నాగలింగం,సుందర నంది భారీ విగ్రహం.. లేపాక్షి ఖ్యాతిని పెంచుతున్నాయని ఆయన తన లేఖలో వివరించారు.లేఖను రాష్ట్ర ప్రభుత్వానికి పంపి కమిటీ నియామకానికి చర్యలు చేపడతామని సంచాలకులు మల్లికార్జున తెలిపారు.

## కృత్రిమ అవయవాల కోసం దరఖాస్తు చేసుకోండి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సహకార సంస్థ, అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లాలోని వికలాంగులకు కృత్రిమ కాలు అమర్చుట కొరకు దరఖాస్తు చేసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు కోరారు.మార్చి 2వ తేదీ లోపల ఫోన్ ద్వారా వారి పేర్లను రిజిస్టర్ చేసుకోవచ్చునని. అలాంటి రిజిస్టర్ చేసుకున్న వారి పేర్లను మార్చి నెల రెండవ వారంలో కొలతలు తీసుకుని 20 రోజుల తర్వాత 51 వేల రూపాయలు విలువచేసే ఆధునిక ,తక్కువ బరువు ఉన్న కృత్రిమ కాలు ఉచితముగా అమర్చుబడునని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు. కృత్రిమ వెయిట్ లెస్ కాలు కావలసినవారు 863908 1464 ,9110353 497, అనంతపురంలోని వికలాంగుల ఆఫీస్ యొక్క ఫోన్ నెంబర్ 08544 - 2323 80 ఈ నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు చెప్పి రిజిస్టర్ చేసుకోవచ్చునని తెలిపారు.

## శివాలయంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట



నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ లోని శివాలయం వద్ద నాగలకట్ట ప్రాంగణంలో ఆదివారం ధ్వజ స్తంభ మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కనుముక్కల లక్ష్మన్న ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ధ్వజ స్తంభాన్ని కర్నూలు జిల్లా నుంచి తెప్పించి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ధ్వజస్తంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా నేడు సోమవారం ఉదయం గణపతి పూజ హోమం కార్యక్రమాన్ని నిర్వహించి హాజరయ్య భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ కె లక్ష్మన్న, ఆగిశం ప్రతాప్ దంపతులు, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు దంపతులు, జెసిబి చెన్నా రెడ్డి దంపతులు, జెసిపి సురేందర్, వై శ్రీనివాసులు, కోట్ల మంజు రెడ్డి, గంగరాజు ఏ ఆనంద్ గుప్త,ఎం రవికుమార్ నారాయణస్వామి, రామయ్య, డ్రైవర్ నరసింహులు, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొ న్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



మడకశిర మేజర్ న్యూస్ : ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని రూరల్ సీఐ రాజకుమార్ డ్రైవర్లకు సూచించారు. స్థానిక పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద శనివారం డ్రైవర్లకు ఆయన పలు సూచనలు సలహాలు అందించారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఆటో డ్రైవర్లకు ఆయన సూచించారు. అదేవిధంగా వాహనదారులు తప్పనిసరి వాహనాల పత్రాలను తమ వెంట తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాజకుమార్, ఆటో డ్రైవర్లు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన



పరిగి మేజర్ న్యూస్: తడి చెత్తను వేరుచేసి ఇంటింటికి వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి అందజేసేలా ప్రజలు సహకరించాలని ఎంపీడీవో శ్రీధర్ కోరారు మండల పరిధిలోని కోడిగెనహల్లి పంచాయితీలో ఆదివారం పంచాయితీ సెక్రటరీ అరుణ ఆధ్వర్యంలో ఎంపీడీవో శ్రీధర్ కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు.

ఊటుకూరు: వీధులతోపాటు ఇంటి పరిసరాల శుభ్రత ఉన్నప్పుడే ప్రతి కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఊటుకూరు పంచాయతీ కార్యదర్శి ఆనంద్ ఆధ్వర్యంలో ఎంపీడీవో శ్రీధర్ తడి చెత్తను వేరువేరుగా సేకరించి కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు

బిచ్చిగానిపల్లి : గ్రామాల్లో ఇంటింటా చెత్త సేకరణ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు ఎంపీడీవో శ్రీధర్ బిచ్చిగానిపల్లి పంచాయతీ కార్యదర్శి తిప్పన్న ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బందికి ప్రజలకు చెత్త సేకరణ గురించి వివరించారు.

## ఆసక్తిగా క్రికెట్ పోటీలు..



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నందు ఆదివారం క్రికెట్ పోటీలు ఆసక్తి గా జరిగాయి. మొదట జరిగిన మ్యాచ్ నందు కోచింగ్ క్యాంపు జట్టు 124 పరుగులు చేయ గా సారథి తరుణ్ 65 పరుగులతో రాణించాడు. ఆ తరువాత బ్యాటింగ్ చేసిన కదిరి క్రికెట్ క్లబ్ జట్టు 14 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి విజయం సాధించారు. షాకీర్ అద్భుతంగా ఆడి 87 పరుగులు చేశారు. రెండవ మ్యాచ్ అండర్ 14 జట్ల మధ్య నిర్వహించారు. మ్యాచ్ సందర్భంగా ప్రతిభ కలిగిన క్రీడాకారుడు సంతోష్ కి కదిరి మండల క్రికెట్ సంఘం సభ్యులు షూస్ బహుకరిం చారు. ఈ కార్యక్రమం లో సభ్యులు ఎల్లప్ప, విజయ్, ముబారక్, సీనియర్ క్రీడాకారులు, కె సీసీ సభ్యులు, క్రీడాకారుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా కంటి శిబిరం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలం లోని చౌడేపల్లి గీత మందిరం వద్ద ఏర్పాటు చేసిన ఏకల్ ఆరోగ్య ఫౌండేషన్ ఉచిత మెగా కంటి శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఆ హాస్పిటల్ బృందం కిరణ్ ఆధ్వర్యములో వృద్ధులకు కంటి పరీక్షలు చేసి, అనం తరం సలహాలు సూచనలు తెలియ జేసి, కంటి అద్దాలు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ భాగ్ ప్రభారి శాంతి, సరస్వతి, రెడ్డమ్మ, రాజేశ్వరి, అలివేలు, ఆమని, కవిత, సుమలత, స్వర్ణ, రాధ,శశికళ, సున్నం పల్లి సర్పంచ్ దార లక్ష్మీదేవమ్మ కుమారుడు దార నాగేంద్ర, వట్టి ఆనంద్, వై.వెంకటరంగారెడ్డి, యన్. హనుమంతు రెడ్డి,వై.ఆది నారాయణరెడ్డి, సుబ్బా రాయుడు, పి.జయచంద్ర రెడ్డి, ఎస్. వెంకటరమణ, ఆనంద్ పాల్గొన్నారు.

# ఏ గ్రామంలోనూ రోడ్డు సమస్య లేకుండా చేస్తున్నాం

**– అక్కంపల్లి పంచాయతీలో సీసీ రోడ్ల భూమి పూజలో ఎమ్మెల్యే సునీత – సదాశివకాలనీకి సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్ అందిస్తామన్న సునీత**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏర్పడిన ఈ ప్రభుత్వంలో ఏ గ్రామంలో కూడా రోడ్డు సమస్య లేకుండా చేస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీలోని మధురానగర్, సదాశివనగర్ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఎన్ఆర్ ఈజీఎస్ పథకంలో ఒక్కో కాలనీకి 25లక్షల చొప్పున మొత్తం 50లక్షల నిధులు మంజూరు కాగా వాటికి సంబంధించిన పనులను ఎమ్మెల్యే సునీత ప్రారంభించారు. సదాశివకాలనీకి సంబంధించిన వారు ఎమ్మెల్యే వద్దకు తమ సమస్యలు చెప్పుకున్నారు. ఇక్కడ 250 కుటుంబాల వారు ఇళ్లు నిర్మించుకున్నారని.. వీటికి ఇంటి పట్టాలు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే వాటికి పట్టాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలో ఉన్న మిగిలిన వారికి కొత్తగా ఇంటి స్థలాలు, ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. అంగన్వాడీ స్కూల్ కు నూతన భవనం నిర్మిస్తామన్నారు. పింఛన్లు, రేషన్ కార్డుల సమస్యలు చెప్పగా.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు, రేషన్ కార్డులు త్వరలోనే అందిస్తామన్నారు. మరోవైపు తాగునీటి సమస్య గురించి కాలనీ వాసులు చెప్పగా.. వాటర్ ప్లాంట్ కోసం షెడ్ ఏర్పాటు చేసుకోవాలని, ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామీణ ప్రాంత సమస్యలపై ఎక్కువగా దృష్టి సారించిందన్నారు. ఇందులో భాగంగా గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. ఇతర మౌళిక వసతులు కూడా కల్పిస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో గ్రామాల అభివృద్ధి గురించి మచ్చుకైనా ఆలోచించలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రోడ్లు వేస్తామని చెప్పామని.. ఇప్పుడు నూతన రోడ్లతో గ్రామాల్లోకి అడుగు పెడుతున్నామని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆర్ డి వెంకట్ నాయుడు, టిడిపి అనంతపురం మండల కన్వీనర్ జింక రామాంజనేయులు, మాజీ కన్వీనర్ వేణుగోపాల్, టిడిపి నాయకులు వెంకటనారాయణ, రఘురామయ్య, పంచాయతీ కార్యదర్శి మహ్మద్ రఫీ పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# అనంతలో వింత సంఘటన..

**– యువకుడి కోసం ఇద్దరు యువతుల ఘర్షణ**
**– మనస్థాపంతో పురుగుల మందు తాగి యువతుల ఆత్మహత్యాయత్నం**
**– ఒక యువతి మృతి మరొకరి పరిస్థితి విషమం**





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్టీవో కార్యాలయం వద్ద ఒక యువకుడి కోసం ఇద్దరు యువతులు సూపర్ వాస్మోల్ తాగి ఆత్మహత్యయతనానికి పాల్పడిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడం, మరో యువతి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని కనేకల్లు మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన శారద (23) అనే యువతి స్థానిక ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతూ నగరంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న ప్రైవేటు హాస్టల్ లో ఉంటూ చదువుకుంటుంది. ముదిగుబ్బకు చెందిన రేష్మ అనే యువతి దివాకర్ అనే యువకుడి తో ప్రేమలో పడింది. అదే విధంగా దివాకర్ అనే యువకుడితో శారద అనే యువతి కూడా ఇన్ స్టా గ్రామ్ ద్వారా పరిచయం ఏర్పడి ప్రేమించుకున్నారు. ఈ విషయం ఇద్దరికీ తెలియడంతో పెద్ద ఎత్తున గత కొన్ని నెలల నుంచి వారు ఘర్షణ పడ్డారు. ఈ నేపథ్యంలో రేష్మ మరియు శారదలు ఆదివారం అనంతపురం నగరానికి వచ్చి ఈ అంశంలో తేల్చుకుందామని భావించారు. దీంతో నగరంలోని ఆర్టీవో కార్యాలయం వద్ద వారు ఇద్దరు సూపర్ వాస్మోల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అనంతరం ఆ యువకుడికి సమాచారాన్ని అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న ఆ యువకుడు డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారాన్ని అందించి వారిద్దరిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ అంశంలో వారిద్దరి పేర్లను వారి ఊరీ పేర్లను కూడా మార్చి వారికి చికిత్సలు అందించాలని వైద్యులకు తెలిపాడు. దీంతో వారికి చికిత్స అందిస్తున్న నేపథ్యంలో శారద అనే యువతి చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆ యువతి మృతి చెందిందా లేదా అని రేష్మ అనే యువతి ఆరా తీసింది. దీంతో దివాకర్ అనే యువకుడిని పోలీసులు తమ పోలీస్ స్టేషన్ కు తరలించారు. మృతిచెందిన యువతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి



పెనుకొండ భోగ సముద్రం చెరువులో

# కుంభమేళా స్నానాలు

**– కుంభమేళా జలాలను పెనుకొండ భోగ సముద్రం చెరువులో కలిపిన మంత్రి సవిత**
**– పుణ్య స్థానాలు చేసిన భక్తులు**



పెనుకొండ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండలో భోగ సముద్రం చెరువులో మహా కుంభమేళా నుంచి తీసుకొచ్చిన జలాలను రాష్ట్ర బిసి సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత. ఆ జలాలను చెరువులో కలిపారు. ఈ క్రమంలో పెనుకొండ పట్టణంలో పెద్ద ఎత్తున నీటి కళశాలతో చెరువు వరకు ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం వేద పండితుల మధ్య మంత్రి సవిత జలాలను చెరువులో కలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ మహా కుంభమేళాకు వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం ఈ కార్యక్రమాన్ని పెనుకొండలో చేపట్టడం హర్షనీయమని అన్నారు. సత్య సాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, బిజెవిపిఎస్ కమిటీ సభ్యులు కూటమి నాయకులు భక్తాదులు పాల్గొన్నారు.

# పురాతన విగ్రహాల పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి







**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని నాగలగుడ్డం పాత ఊరు గ్రామంలో పురాతన శివలింగం, ఆంజనేయ స్వామి, నందీశ్వరుడు, నవ గ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో నాగులగుడ్డం గ్రామస్తులు మరియు శింగనమల మండల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామస్థులు దాసరి వెంకట రమణ తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ దాదాపు రెండు వందల సంవత్సరాల క్రితం వెలసిన అత్యంత మహిమ గల పాత ఊరు నాగులగుడ్డం శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయాల పునర్ నిర్మాణంలో భాగంగా సోమవారం వేద పండితులు సాక్షిగా విగ్రహ ప్రతిష్టలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్న 12 గంటల వరకు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలియజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని గ్రామస్తులు కోరారు.

## దళితులపై దాడులను పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

### – జిల్లా దళిత గిరిజన సంఘాలు డిమాండ్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా కూడేరు మండలం కడదరగుంట గ్రామంలో జరిగిన దళితులపై దాడికి పాల్పడిన అగ్ర కులాల వారిని వెంటనే అరెస్ట్ చేయాలని జిల్లా దళిత సంఘాల నాయకులు ఆదివారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో దళితులపై దాడులు అరికట్టాలని, దళితుల భూములు దళితులకే చెందే విధంగా చర్యలు తీసుకోవాలని దళిత గిరిజన సంఘాల నాయకులు వాపోయారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు కెపి నారాయణస్వామి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోట్రింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న ,. చిన్న పెద్దన్న ఎమ్మెస్ ఎఫ్ నాగేష్ ,ఎంఆర్పిఎస్ నాయకులు. హనుమంతు ,మందల పకీరప్ప, సాకే చిరంజీవి, విజిలెన్స్ నెంబర్, పూల వీరాంజనేయులు, ఎరుకల యువ సైన్యం, బాణాస సీన, కడదరగుంట్ల గ్రామ బాధితులు రామచంద్ర వెంకటేష్. కిష్టప్ప. పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు నీకు లేదు...?

### – పరిటాల కుటుంబాన్ని విమర్శించే అర్హత నీకు లేదు ప్రకాష్ రెడ్డి..?

### – దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు



రామగిరి మేజర్ న్యూస్: ప్రభుత్వాన్ని ప్రశ్నించే అధికారం తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి లేదు అని? దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు పేర్కొన్నారు. ఆదివారం ఏపీ ముత్యాలు మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సేవ చేయని నువ్వు, ఇప్పుడు తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం హాస్యాస్పదం. గత ఐదేళ్లలో పెన్నా నదిలో ఇసుక దోపిడీ చేసి, పేరూరు డ్యామ్ నీళ్లు వృధా చేసి, హంద్రీనీవా పనులను నిర్లక్ష్యంగా వదిలేసిన నువ్వు,? ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉంది. నీ పాలనలో రాప్తాడు ప్రజలు నీటి కోసం అలమటిస్తే, ఇప్పుడు మేము తీసుకుంటున్న చర్యలు నిజమైన అభివృద్ధిని చూపిస్తున్నాయి. టిడిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాన్ని ఇకపైన మానుకోవాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే అభివృద్ధి అంటేనే పరిటాల కుటుంబమని అలాంటి మంచి కుటుంబం పై అనవసరమైన ఆరోపణలు చేస్తే ఊరుకోమని ఆయన హెచ్చరించారు. పరిటాల కుటుంబానికి ప్రజాదరణ ఉంటుందని మీరు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ప్రజలు ఎవరూ వాటిని నమ్మరని ఇకనైనా ఆరోపించడం మానుకోవాలని దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు తెలిపారు.

## యువకుడికి గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సముద్రం మండలం దయ్యాలకుంటపల్లి వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో శశి అనే యువకుడికి గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన అతనిని 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జల్లిపల్లి వద్ద స్పీడ్ బ్రేకర్ వద్ద ద్విచక్ర వాహనం లో నుంచి పడి నాగమ్మ అనే వృద్ధురాలికి తీవ్ర గాయాలు అయ్యా యి. ఆమెకు అనారోగ్యం కారణంగా జల్లిపల్లి నుంచి కూడేరుకు వెళుతుండగా జల్లిపల్లి సమీపంలో ఉన్న స్పీడ్ బ్రేకర్ వద్ద ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం లో నుంచి పడడంతో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఆమెను 1033 నేషనల్ హైవే అథారిటీ వారి అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టిప్పర్ వ్యక్తికి తీవ్ర గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మారూరు టోల్ గేట్ వద్ద ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని డిప్పర్ వాహనం ఢీకొన్న సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అతనిని 1033 నేషనల్ హైవే అథారిటీ వారి అంబులెన్స్ ద్వారా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అతనిని పరీక్షించిన వైద్యులకు పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సేవా భారత్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

### – ఆవిర్భావ దినోత్సవంలో వక్తలు



రాయదుర్గం, మేజర్ న్యూస్ : విద్యార్థులను ప్రోత్సహిస్తూ సేవాభారత్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమమని పలువురు వక్తలు కొనియాడారు. పట్టణంలోని ఏపీ ఎన్జీఓ హోమ్ లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సేవా భారత్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగాధర అధ్యక్షతన ట్రస్ట్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ సీఐ జయానాయక్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అథిధులు మాట్లాడుతూ విద్యార్థులను వివిధ రంగాల్లో ప్రోత్సహిస్తూ సేవాభారత్ ట్రస్ట్ కార్యక్రమాలు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇలాంటి అవకాశాలను విదార్థులు కూడా సద్వినియోగం చేసుకుని చదువుతో పాటు వివిధ రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ ఆధునిక యుగంలో విద్యార్థులు కూడా సామాజిక మాధ్యమాలపై ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు. అయితే విద్యార్థి దశలో చదువుకు తోడ్పడే వాటినే సామాజిక మాధ్యమాల్లో చూసి, మరింత తెలివిని పెంపొందించుకోవాలని సూచించారు. అలా కాకుండా చదవాల్సిన వయసులో చదవకుండా, సామాజిక మాద్యమాల్లో మునిగి జీవితాలు నాశనం చేసుకోవద్దని వారు కోరారు. నేటి పోటీతత్వ కాలంలో రాయదుర్గం ప్రాంతం నుండి ఎన్ఎంఎం ఎస్ స్కాలర్ షిప్ కు 50 మంది విద్యార్థులు ఎంపిక కావడం అభినందించాల్సిన విషయమే అన్నారు. తద్వారా ప్రతి సంవత్సరం వచ్చే రూ.12 వేలు చదువుకు ఎంతో దోహదపడతాయన్నారు. అలాగే చదువుతో పాటు వివిధ ఆటలు, క్రీడల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలోనే కాకుండా అంతర్రాష్ట్ర స్థాయిలో కూడా రాయదుర్గం విద్యార్థులు రాణించి, దుర్గం ఖ్యాతిని చాటుతున్నారని కొనియాడారు. విద్యార్థి దశలో గురువులు బోధించిన పాఠాలు బాగా చదవి మేధస్సు పెంపొందించుకోవడంతో పాటు శారీరక, మానసికోల్లాసానికై క్రీడల్లో రాణించాలని వారు కోరారు. నేటి బాలురే దేశ దశ దిశ మార్చే రేపటి పౌరులన్నారు. ఎందరో మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడవాలని, వారిలా మీరు కూడా ఉన్నతాశయంతో దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని తెలిపారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు సేవా భారత్ ట్రస్ట్ తరపున మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు, కోశాధికారి ఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్, తాలూకా అధ్యక్షులు కుమార్, సేవా భారత్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగాధర్, ఆకలి బంధం వ్యవస్థాపక అధ్యక్షులు నాగయ్య, శ్రీరామ్ పౌండేషన్ అనూష, సేవ భారత్ ట్రస్ట్ సభ్యులు జయమ్మ, రమేష్, రామాంజినేయులు,.నాగరాజు, ఏఐఎస్ఎ ఫ్, ఏఐవైఎఫ్ నాయకులు రాంబాబు, నవీన్, విష్ణు, చిన్నా, జశ్వంత్ తో పాటు రాయదుర్గం పట్టణం, మండలం, డి.హీరేహాళ్, కణేకల్లు మండలాల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రూప్ - 2 అభ్యర్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం

### – వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ విమర్శ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** గ్రూప్ 2 అభ్యర్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతుందని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ విమర్శించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఉద్యోగాలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు.గ్రూప్-2 అభ్యర్థులను కూడా నిలువునా మోసం చేశారని మూడు వారాలుగా గ్రూప్-2 అభ్యర్థుల అభ్యంతరాలను వింటున్నట్టు,న్యాయం చేస్తున్నట్టు నటించి చివరకు వారిని నట్టేటా ముంచారని,మంత్రి నారా లోకేష్ గారిదేమో ఒక మాట, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ది ఏమో ఒకమాట ఒకవ్కెపు వాయిదా వేయిస్తున్నామంటూ చెప్పి మరోవ్కెపు తమ చేతుల్లో లేదని చెప్పడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. అభ్యర్థుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంటున్నట్టు విద్యాశాఖమంత్రి ట్వీట్ చేశారు కదా మరోవ్కెపు తాము వాయిదా వేయమనే చెప్పామంటూ ముఖ్యమంత్రి పేరుతో సర్క్యులేట్ అవుతున్న ఆడియో రాష్ట్ర ప్రజలంతా విన్నారని ఇంకోవ్కెపు గ్రూప్-2 పరీక్ష వాయిదా అంటూ వార్తలు వేసిన ఛానెళ్లు మీద కేసులు పెట్టారని ఇంత అయోమయం, గందరగోళం ఉన్న ప్రభుత్వాన్ని మేముప్పుడూ చూడలేదని చివరిదాకా వాయిదా వేస్తున్నామని నమ్మించి ఈ ప్రభుత్వం గ్రూప్-2 అభ్యర్థులను మోసం చేసిందని కూటమి ప్రభుత్వం మీద ఆయన విరుచుకుపడ్డారు. ప్రభుత్వం తక్షణమే అత్యవసరంగా సమావేశమ్కై గ్రూపు 2 అభ్యర్థులకు స్పష్టతనివ్వాలిన అవసరం ఉన్నదిని ఇంతటి గందరగోళం మధ్య పరీక్ష నిర్వహణ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదని ఆందోళన చేస్తున్న అభ్యర్థులప్కైన పోలీసుల లాఠీఛార్జీని కూడా వైస్సార్ విద్యార్థి విభాగం తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని చంద్రశేఖర్ యాదవ్ తెలిపారు.పోలీసులు అదుపులోకి తీసుకున్న అభ్యర్థులను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ఆందోళన చేస్తున్నవారిపై పోలీసులతో లాఠీఛార్జి చేయించి అమానుషంగా ప్రవర్తించడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నగర అధ్యక్షులు కైలేష్, పవన్,బాబా, నవాజ్, ఇర్షాద్, శివ,రాహుల్ రెడ్డి,నితీన్, వెంకట్,నిశాంత్,రాజా,గంగ శివుడు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సదాశివ కాలనీకి ప్రధాన రోడ్డు సమస్యను పరిష్కరించండి

### – ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు సిపిఐ నాయకులు విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : 13 ఏళ్లుగా నివాసం ఉంటున్న సదా శివన్ కాలనీ ప్రజలకు సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రోడ్డు సమస్యలను పరిష్కరించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు సిపిఐ నాయకులు ఆదివారం వినతి పత్రం అందజేశారు. సదాశివ కాలనీలో సిసి రోడ్ల భూమి పూజకు విచ్చేసిన సునీతమ్మను వారు కోరారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ అనంతపురం నుండి అటు రాచానుపల్లి మీదుగా, లేదా ఆక్కంపల్లి మీదుగా సదా శివ కాలనీలోకి ప్రజలు రావాలంటే గుంతల మాయమైన రోడ్డులో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సునీతమ్మకు వివరించారు. గతంలో కురిసిన వర్షం వలన తాత్కాలికంగా నిర్మించుకున్న కలవర్టు పూర్తిగా కొట్టుకుపోయిందని వెంటనే కలవర్టు నిర్మిచాలని కోరారు. అంగన్వాడీ కేంద్రం నిర్మించాలని, రేషన్ బియ్యం కాలనిలోనే ఇవ్వాలని కూడా సునీతమ్మను కోరారు. ఎన్నికల హామీలో భాగంగా ఇంటి పట్టాలు ఇచ్చి పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్యే కు సిపిఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ నాయకులు జి.దుర్గాప్రసాద్, శాఖా కార్యదర్శి రెడ్డప్ప ,సహాయ కార్యదర్శి మహేంద్ర, కమిటీ సభ్యులు నాగభూషణ, భాష ,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజ్ వివాహ వేడుకలు

**- హాజరైన వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప, నాయకులు.**

మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపం వద్ద మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజ్ వివాహ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ శుభ కార్యక్రమానికి నియోజకవర్గ ఎస్ ఆర్ సి పి సమన్వయకర్త ఈరలకప్ప, నాయకులు హాజరైనారు. తొలుతగా తమ ఆహ్వానం మన్నించి వివాహ వివాహ కార్యక్రమానికి వచ్చిన నాయకులకు వారు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం నాయకులు వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ టీటీడీ బోర్డు మెంబర్ పోకల అశోక్ కుమార్, మాజీ ఆగ్రో చైర్మన్ నవీన్ నిచ్చల్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి,సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జమ్మాని పల్లి మూర్తి, ఎంపీపీ కవిత సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి జై కుమార్, మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, మందలపల్లి సర్పంచ్ అశ్వత్త, కురుబ శేషాద్రి,లక్ష్మీనారాయణ, రంగనాథ్, నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాట ఖాతరు చేయని మున్సిపల్ అధికారులు!

### - పుట్టపర్తిలో కదలని చెత్త వాహనాలు

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : పుట్టపర్తిలో మున్సిపల్ కార్మికులు చెత్త సేకరించడానికి అష్టకష్టాలు పడుతున్నారు. ఫిబ్రవరి 15న జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రెండు రోజుల్లో వాహనాలకు మరమ్మత్తులు చేయించాలని ఆదేశాలు జారీ చేశారు. ఉత్సవాలు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ఆదేశించారు.



మున్సిపల్ కమిషనర్ దీనిని ఇంతవరకు అమలు చేయకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండు కాంపాక్ట్ వెహికల్స్ తో పాటు, 10 స్వచ్ఛభారత్ ఎలక్ట్రికల్ వాహనాలు మూలకు చేరడం జరిగింది. మైనర్ మరమ్మత్తులు చేయిస్తే వాడుకలోకి వస్తాయని పారిశుద్ధ్య కార్మికులు వాపోతున్నారు. కాంటాక్ట్ వెహికల్స్ కు రెండు లక్షల రూపాయలు వెచ్చిస్తే వినియోగంలోకి రానున్నాయి. స్వచ్ఛభారత్ ఎలక్ట్రికల్ వాహనాలు అయిల్ చేంజ్ చేయిస్తే వాడుకలోకి రానున్నాయి. కానీ దీనికి బదులు నాలుగు ట్రాక్టర్లను పెట్టి చెత్తను తొలగించడం జరుగుతుంది. ఈ టాక్టర్లలో చెత్త తరలించడానికి 8 మంది కార్మికులు అవసరమవుతారు. అదే కంపాక్ట్ వెహికల్స్ వాడుకలోకి వస్తే ఇద్దరు కార్మికులతో చెత్తను తరలించవచ్చని పారిశుధ్య కార్మికులు పేర్కొన్నారు. కానీ వీటిని రిపేరీలు చేయించకుండా కాలయాపన చేస్తుండడం దారుణం అన్నారు. రెండు రోజుల్లో వాహనాలను మరమ్మత్తులు చేయించాలని ఎమ్మెల్యే ఆదేశించిన పెడచెవిన పెట్టడం మున్సిపల్ కమిషనర్ వంతు అయిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్త వాహనాలను వినియోగంలో తీసుకురావాలని ప్రజలు కోరుకున్నారు.

## డాక్టర్ వైయస్సార్ మెమోరియల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా టీమ్ స్పిరిట్ జట్టు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణ పరిధిలోని మోతుకుపల్లి వద్ద వైసిపి నాయకులు షబ్బీర్, గుడ్డుం దాదాపీర్, షాహిద్, థౌసిఫ్, ఇర్ఫాన్, నయాజ్ తదితరుల ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో ఆదివారం ఫైనల్ మ్యాచ్ లో టిప్పుఖాన్ స్టార్స్ పై 24పరుగుల తేడాతో "టీం స్పిరిట్" జట్టు విజయం సాధించారు. ఈ టోర్నమెంట్లో 20 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన జట్టుకు విన్నర్ ప్రైజ్ రూ.30,000లు, రన్నర్ ప్రైజ్ రూ.20,000లను వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జబిఉల్లా, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు మహేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి మానేసముద్రం గిరి, చిలమత్తూరు మండల కన్వీనర్ రామకృష్ణా రెడ్డి, నాయకులు సడ్లపల్లి శబరీష్ రెడ్డి, ఎస్ఎం .ఫారూక్, అయూబ్ బేగ్, కురుబ శ్రీనాథ్, షేక్ బాబాజాన్, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌ను తొలగించాలి..

## - ప్రజల ప్రాణాలను కాపాడాలి - సిపిఎం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న కలుషితమైన గాలి, పొగ ,దుర్వాసనను పరిశీలించడం కోసం విలేకరులను డంపింగ్ యార్డ్ దగ్గరకు తీసుకెళ్లడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప, నగర కార్యదర్శి వి. రామిరెడ్డి మాట్లాడుతూ అనంతపురం నగరం నుండి ,చుట్టూ ఉన్న మేజర్ గ్రామ పంచాయతీ ల నుండి డంపింగ్ యార్డులో రోజుకు 60 టిప్పర్ లు ,100 ట్రాక్టర్లతో చెత్తా చెదారాన్ని తీసుకొని వచ్చి డంపింగ్ యార్డ్ లో వదులుతున్నారని ఇంత పెద్ద ఎత్తున వస్తున్న చెత్తను ప్రాసెసింగ్ చేయకుండా గుట్టలు గుట్టలుగా వేయడంతో దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో 80 అడుగుల ఎత్తు చెత్త పేరుకు పోయిందని దీని నుండి నగరంలోని కొన్ని ప్రాంతాలకు, రాజీవ్ కాలనీ పంచాయతీ, నారాయణపురం పంచాయతీ లో విపరీతమైన దుర్వాసనతో కూడిన పొగ, కలుషితమైన గాలి వీచి ప్రజల యొక్క ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని విమర్శించారు. గతంలో చెత్తను ప్రాసెసింగ్ చేయడానికి 15 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి షెడ్ కట్టిన ఇవి ఏమాత్రం ఉపయోగం లేదని విమర్శించారు. డంపింగ్ యార్డ్ పైకి ఎక్కి నాయకులు చూడగా రాజీవ్ కాలనీలో ఏ ఒక్క కుటుంబం కూడా పొగ వలన కనబడకుండా ఉందని పగులు పూట ఇంత పొగ ఉంటే రాత్రుల పూట ఎంత ఉంటుందో మనల్ని పరిపాలిస్తున్న పాలకులు, మున్సిపాలిటీ అధికారులు చెప్పాలని విమర్శించారు. ఈ డంపింగ్ యార్డ్ వలన వృద్ధులకు, చిన్న పిల్లలకు ఊపిరితిత్తుల సమస్య, శ్వాసకోశ సంబంధ వ్యాధులు, అలర్జీ, సైనసైటిస్ లతో పాటు ఈ మధ్య కాలంలో ఈ ఏరియాలో క్యాన్సర్ బారిన పడుతున్న రోగుల సంఖ్య పెరుగుతున్నదని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు



స్వచ్ఛమైన గాలి కోసం కోట్ల రూపాయలను ఖర్చు పెడుతున్న ఈ డంపింగ్ యార్డ్ ను ఎందుకు తరలించడం లేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పేరుతో, రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర పేరుతో , అనంతపురం పాలకమండలి స్వచ్ఛ అనంతపురం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ ఊసపోక కబుర్లు చెప్పుకుంటూ కాలం వెల్లదీస్తున్నారని విమర్శించారు.ఈ డంపింగ్ యార్డ్ మున్సిపల్ అధికారులకు, పాలకులకు కామధేనువు తయారైందని విమర్శించారు. కావున ఈ డంపింగ్ యార్డ్ ను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని అనంతపురం నగరాన్ని, చుట్టూ ఉన్న పంచాయతీలోని ప్రజలను స్వచ్ఛమైన గాలి పీల్చుకునే అవకాశం పాలకులు కల్పించాలని తెలిపారు. లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన లు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకటనారాయణ, ముత్తుజ రాజీవ్ కాలనీ ఉపసర్పంచ్ మసూద్ ,వలీ,నగర కమిటీ సభ్యులు బాలకృష్ణ, వెంకటేశు ,వెంకట ఇస్మాయిల్,బేల్దార్ భాష తదితరులు పాల్గొన్నారు.

### మందుబాబులకు అడ్డాగా ప్రభుత్వ పాఠశాల,కళాశాల ఆటస్థలం...

# చర్యలు తీసుకోవడంలో అధికారుల వైఫల్యం

### - పట్టపగలే ఆటస్థలంలో విచ్చల విడిగా మద్యం సేవిస్తున్న పట్టించుకునే నాథుడు కరువేనా...?

### - ఈవ్ టీజింగ్ కు పాల్పడుతున్న అల్లరి మూకల బ్యాచ్







**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆటస్థలంలు విద్యార్థులకంటే మందుబాబులకే ఎక్కువ ఉపయోగపడుతున్నదని చెప్పవచ్చును. ఇందుకు ఆటస్థలంలో మద్యం సేవించి మద్యం, బీరు సీసాలు, బాటిల్స్ పగలగొట్టడమే ఓ నిదర్శనంగా దర్శనమిస్తోంది. గ్రౌండ్ లో ఎక్కడ చూసినా ఖాళీ మద్యం బాటిల్స్ వున్నాయి. దీంతో విద్యార్థులు, విద్యార్థినీలు గ్రౌండ్ వైపుకు రావాలంటేనే భయపడే పరిస్థితులు ఎర్పడ్డాయి. మరీ ముఖ్యంగా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ప్రక్కప్రక్కనే వుండటంతో పాటు శింగనమల గ్రామానికి చెందిన విద్యార్థులంతా ఈ కళాశాల గ్రౌండులో నుండి ఇండ్లకు వెళ్ళి తిరిగి పాఠశాలకు, కళాశాలకు వెలుతుంటారు.

మరీ ముఖ్యంగా గ్రౌండులో కానుగ చెట్లవద్ద కొంతమంది అల్లరి మూకలు బ్యాచ్ గా ఎర్పడి పట్టపగలే బీడీ,సిగరెట్స్ తాగడంతో పాటు పట్టపగలే మద్యం సేవిస్తున్న అటువంటి వారిపై పోలీస్ శాఖ కానీ, విద్యాశాఖ అధికారులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పాటు గ్రౌండులో ఆ అల్లరి మూకల బ్యాచ్ బాలికలను, విద్యార్థినీలను ఈవ్ టీజింగ్ చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.గతంలో చాలామార్లు ఈవ్ టీజింగ్ పై ఫిర్యాదులు చేసిన రాజీ చేసి పంపించారనే ఆరోపణలున్నాయి. కానీ విద్యార్థినీలు ఎవరికి చెప్పుకోలేక ఆబాధలు దిగమింగుతూ చదువుకుంటున్నారు. ఎందుకం టే ఈ విషయాలను ఇంట్లో తల్లి,దండ్రులకు పెద్దలకు చెబితే అపార్థం చేసుకుని తమని ఎక్కడ చదువులు మాన్పిస్తారోననే భయంతో ఈవ్ టీజింగ్ ను సైతం దిగమింగుతూ చదువుకుంటున్నారు. ఇప్పటికైనా కళాశాల, జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది, విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, మరీ ముఖ్యంగా పోలీస్ శాఖ తక్షణమే స్పందించి కళాశాల, పాఠశాల ఆటస్థలంను కాపాడటంతో పాటు విద్యార్థులకు రక్షణ కల్పించాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## టెన్త్ క్లాస్ బ్యాచ్ సందడి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా 17సంవత్సరాల తర్వాత కలిసిన టెన్త్ క్లాస్ బ్యాచ్ ఈ సందర్భంగా అందరూ ఎంతో శుభాకాంక్షలు తెలిపిన మన స్నేహితులు మిత్రులు ప్రియమైన మనసున్న మిత్రులు అందరూ బాగుండాలని కోరుతూ మనల్ని అందరినీ ఒకటై కూటమిచ్చేసిన ఫ్రెండ్స్ ని అవని అభినందించాలని కోరుతూ అభినందన తెలుపుతూ ఉన్నావు అదే రకముగా ఇలాంటి టెన్త్ క్లాస్ బ్యాచ్ 17 ఇయర్స్ సెలబ్రేషన్స్ చేసుకోవాలని ఇంకెన్నో కోరుకుంటూ అలాగే ఎన్నో ఇబ్బందులు ఉన్న కలిసి ఉన్న మన 25 మంది సభ్యులు కలిసి ఎంతో సంతోషంగా మనో వాత్సవాన్ని గుర్తు



చేసుకుంటూ గురువులు గురుకుల పాఠశాల టెన్త్ క్లాస్ బ్యాచ్ 2009. 2010 సెలబ్రేషన్ వార్షికోత్సవం గంట్ల మారెమ్మ గుడి దగ్గర ఇలాంటివి ఇంకా ఎన్నో జరుపుకోవాలని అభినందిస్తూ ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ స్నేహితులు పాల్గొన్నారు.



## జెడ్పిటిసి డిసి అశోక్ కుమార్తె ఓణి ఫంక్షన్‌కు హాజరైన మాజీ మంత్రి

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని మండల జడ్పిటిసి డిసి అశోక్ కుమార్తె ఓని ఫంక్షన్ కుఆదివారం మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ హాజరు కావడం జరిగింది. ఆమెతో పాటు వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మండల పాత్రికేయులు తదితర ముఖ్యులు ఈ ఫంక్షన్ కు హజరై, ధరణిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి అన్నదానం ఏర్పాటు చేసి అభినందనలు డిసి వెంకటేష్ కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## ఉచిత గుండె, కంటి వైద్య శిబిరం ఏర్పాటు



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శ్రీ సాయి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె అంటే పరీక్షలను ఆదివారం నిర్వహించడం జరిగినది. ఈ శిబిరంలో 88మంది పాల్గొన్నారు. హార్ట్ సంబంధించి ఆరు మంది కంటికి సంబంధించి తొమ్మిది మంది రెఫెరల్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కిమ్స్ సవేరా హాస్పిటల్ డాక్టర్ సందీప్ కార్డియాలజీ స్పెషలిస్ట్ బృందం, కంటి వైద్య నిపుణులు బృందం పాల్గొన్నారు. వారితో పాటు శ్రీ సాయి హాస్పిటల్ ఎండి జీ రాఘవేంద్ర కుమార్, డాక్టర్ జి మహేశ్వరి, స్టాఫ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రెండు నెలలకు ఒకసారి ఉచిత క్యాంపు నిర్వహిస్తున్నామని, ఈ క్యాంపు డ్యూటీ ఎక్కువ ఈసీజీ బీపీ షుగర్ వంటివి ఉచితంగా చూడడం జరుగుతుందని, సామాన్యుల కోసం దూర ప్రాంతాలకు పోకుండా మన సోమందేపల్లి పట్టణంలోని శ్రీ సాయి హాస్పిటల్ లో రెండు నెలలకు ఒకసారి మెగా క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని మేనేజింగ్ డైరెక్టర్ జి రాఘవేంద్ర కుమార్ తెలిపారు.

## అవతార్ మెహర్ బాబా 131వ జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

### – కార్యదర్శి పెనుజూరు రమేష్ సుజాత



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని పెనుజూరు కాలనీ, పోతుకుంట రోడ్డు వద్ద గల అవతార్ మెహర్ బాబా ధర్మవరం సెంటర్లో ఈ నెల 25వ తేదీ మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అవతార్ మెహర్ బాబా 131వ (జన్మదిన) మహెూత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు అవతార్ మెహర్ బాబా ధర్మవరం సెంటర్ కార్యదర్శి పెనుజురు రమేష్ సుజాత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని ఏ విధంగా ఆరాధించాలి, దానివల్ల మనిషికి వచ్చే సంతృప్తి, మనశ్శాంతి వివరాలను వారు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా అవతార్ మెహర్ బాబా ప్రేమికులు లక్షల్లో ఉన్నారని తెలిపారు. వారి సందేశాలతో, పాటల రూపములో వెల్లడం జరుగుతుందని తెలిపారు. మన తోటి వారిని ప్రేమించడమే భగవంతుని ప్రేమించడానికి అత్యంత ఆచరణ సాధ్యమైన విధానము అని తెలిపారు. ఇతరుల బాధలలో మనం బాధను అనుభవించి, ఇతరుల ఆనందంలో మనం ఆనందాన్ని అనుభవించగలిగితే మనం భగవంతుణ్ణి ప్రేమించినట్లే అవుతుందని తెలిపారు. మెహర్ బాబాను మన స్వీయ ఆత్మగా కనుగొనడమేనని, భగవంతుని కొరికే జీవించాలని, మరణించాలని తెలిపారు. మెహర్ బాబా అవతారుడి అవతరణను సృష్టికి తెలియజేయడమే మన లక్ష్యము అని తెలిపారు. ప్రతి ఆదివారం మా సెంటర్లో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 25న బాబా ప్రేమిక సహవాస తో పాటు కేక్ కటింగ్, సప్తవర్ణ పతాకమును ఎగురవేయుట, మ్యూజికల్ చైర్స్, బాబా ప్రసాద పంపిణీ, పేద విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ, క్విజ్, స్లిప్స్ ప్రోగ్రాం, సత్య ప్రేమ సందేశాలు, బహుమతి ప్రధానం, మెహర్ బాబా సంకీర్తనలు, ప్రవచనములు, రక్తదాన శిబిరమును కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తొలుత మెహర్ బాబా సంకీర్తనలు ప్రేమికులతో సహా ఆలపించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రేమికులు గూడూరు మోహన్దాస్, తదితరులు పాల్గొన్నారు.

# కంటి జాగ్రత్తలపై అవగాహన సదస్సు

### – రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి, కంటి వైద్య నిపుణులు.. డాక్టర్ నరసింహులు

ధర్మవరం/ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: వైద్యులు సేవాభావంతో తమ విధులను నిర్వర్తించినప్పుడే ప్రజల వద్ద మంచి గుర్తింపు లభ్యమవుతుందని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి, కంటి వైద్య నిపుణులు సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్టేట్ బ్యాంక్ కాలనీలో గల వారి స్వగృహంలో పట్టణంలోని వైద్యులకు, ఇతరులకు "కంప్యూటర్ వినియోగము-కంటి జాగ్రత్తలు"పై అవగాహన సదస్సును నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలన్న తలంపుతో ఈ కార్యక్రమాన్ని వారు చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ....... నేడు సాంకేతికంగా అభివృద్ధి చెంది చాలామంది జీవితాలలో కంప్యూటర్ వినియోగం ఒక అంతర్భాగము అయిందని, దీర్ఘకాలం ఏకధాటిగా వినియోగిస్తే కంటి సమస్యలు ఉత్పన్నమవు తున్నాయని తెలిపారు. అలా కాకుండా కంటి పట్ల కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని వారు తెలిపారు. కంటికి కలిగే ఇబ్బందులు లో కళ్ళు పొడిబారడం, కంటినొప్పి, తలనొప్పి, కళ్ళు ఎర్రబాలడం, నీరు కారుట, వెలుగును చూడలేక పోవడం లాంటివి కలుగుతాయని తెలిపారు. ఏకధాటిగా కంప్యూటర్ను చూస్తుండడం వలన కంటి రెప్పలు ఆర్పడం తగ్గిపోతుందని అందువల్లనే కన్నీటి ప్రవాహం తగ్గి ,కంటి తడి ఆరిపోతుందని తెలిపారు. కంప్యూటర్ స్క్రీం తగినంత దూరంలో ఉంచాలని దగ్గరగా, దూరంగా కూడా ఉండకూడదు అని తెలిపారు. కంప్యూటర్ గదిలో కాంతి సమంగా ఉండేటట్లు చూసుకోవాలని ఏకధాటిగా కంప్యూటర్ చూడకుండా ప్రతి 20 నిమిషములకు, 20 సెకండ్లకు, 20 అడుగుల



దూరం చూస్తూ 20 సార్లు కంటి రెప్పలను ఆర్పాలని తెలిపారు. తరచుగా కృత్రిమ కన్నీటి చుక్కల మందులను డాక్టర్ సలహాతో ఉపయోగించుకునే అవకాశం కూడా ఉంది అని వారు తెలిపారు. ఇటువంటి విషయాలను వైద్యులందరూ కూడా గుర్తించి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని వారు కోరారు. అనంతరం పలువురు డాక్టర్లను, దంపతులు డాక్టర్ సంకారపు నరసింహులు, జయశ్రీ లు, హాజరైన వైద్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డాక్టర్ జగన్మోహన్, రెడ్ క్రాస్ అనంతపురం కార్యదర్శి మోహన్ కృష్ణ, విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్లమరం చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర, జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయ శ్రీ, డాక్టర్లు సుధాకర్ రావు, వెంకటేశు లు, కుళ్లాయప్ప, ప్రసాద్ రెడ్డి, పద్మజ, నీరజ, మోహన్ కృష్ణ, వెంకటరెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

# టీడీపీ మండల కన్వీనర్‌కు చెందిన మామిడి తోటకు నిప్పు

### – 300 సపోటా, 35 మామిడి చెట్లు కాలిపోయిన వైనం – సమాచారం అందించినా... రాని అగ్నిమాపాక సిబ్బంది

గోరంట్ల, మేజర్ న్యూస్ : ప్రక్క రైతు చేసిన నిర్లక్ష్యం కారణంగా చేతికందిన సపోటా పంట పాటు 13 సంవత్సరాలు పాటు పెంచిన చెట్లు నిమిషాలలో వ్యవధిలో అగ్నికి అహుతి ఐనాయి. గోరంట్ల మండల టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ కు చెందిన సపోటా డ్రిప్ పరికరాలు కు మంటలు వ్యాపించ తో చెలరేగడంతో కాలి బూడిద అయిన సంఘటన మండలంలోని కొత్త బోయన పల్లిలో చోటుచేసుకుంది. సోమశేఖర్ కు చెందిన నాలుగున్నర ఎకరా పొలంలో దాదాపు 300 సపోటా చెట్లు సాగు చేశారు,అయితే సపోటా చెట్లు విరివిగా కాయడంతో ఇటీవల 1.50 లక్షలకు వ్యాపారులకు సపోటా పండ్లను అమ్మడం చేశారు. అయితే వారం లోపుపంట కోత కోయాల్సివుంది. అయితే పక్క పొలం యజమాని తన పొలంలోని పిచ్చి మొక్కులు, గడ్డిని కూలీలను పెట్టి తొలగించి, మధ్యాహ్నం నిప్పు పెట్టడంతో అవి కాలి పక్క రైతుల పోలాలలోని సోమశేఖర్ కు చెందిన సపోటా, మామిడి చెట్లకు పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో ఎండ తీవ్రత ఎక్కువగా వుండగా అదుపు చేయడానికి అవకాశం లేక పూర్తిగా కాలిపోయి భారీగా లక్షల్లో ఆస్తి నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న సోమశేఖర్ హుటాహుటిన తోట వద్దకు వచ్చి కూలీల సహాయంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అయితే తీవ్రంగా శ్రమించి, సమీపంలో వున్న మామిడి చెట్లకు మంటలు వ్యాపించకుండా చేయడంతో భారీ నష్టం తప్పింది. అలాగే సపోటా చెట్లకు 50 వేలు విలువ చేసే వేసిన డ్రిప్ పరికరాలు, పీసీసీ పైపులు పూర్తిగా కాలిపోయి పనికి రాకుండా పోయాయి. అలాగే పక్క పొలం



యజమాని రాజశేఖర్ కు చెందిన వేరు శెనగ చెట్లకు మంటలు వ్యాపించి, స్టాటర్, మరియు పైపులు కాలిపోయి దాదాపు రూ.1.20లు నష్టం జరిగిందనీ భాదితులు వాపోయారు. అయితే ఈ మంటలలో భారీగా నష్టం వాటిలడానికి అగ్నిమాపక సిబ్బంది నిర్లక్ష్యం కూడా కారణం అని రైతులు అరిపించారు. మంటలు వ్యాపించి వెంటనే హిందూపురం అగ్నిమపక సిబ్బంది ఫోన్ చేయగా వారు పుటపర్తి వారికి ఫోన్ చేయాలనీ తెలపడం తో వారి వెంటనే ఫోన్ చేశామని వారు మధ్యాహ్నం 1.30.పెడపల్లి వస్తుఎన్నామని సమాచారం ఇచ్చి వారు రాలేదని ఎన్ని సార్లు ఫోన్ చేసిన తీయలేదని మండల కన్వినర్ సోమశేఖర్ తో పాటు రైతులు ఆరోపించారు. వారు సకాలంలో వచ్చి ఉంటే నష్టం వాటిల్లి ఉండేది కాదని వీరిపైన ఫిర్యాదు చేస్తామని రైతులు తెలిపారు.

# హిందూపురం ప్రాంతంలోని చెరువులన్నీ నీటితో నింపాలి

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హంద్రీనీవా నీటి విడుదల అగమ్య గోచరంగా తయారైందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, హిందూపురం సమన్వయకర్త టి.యన్. దీపిక పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. ఇది వరలోనే నీటిని విడుదల చేసి ఉంటే రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉండేదని తీరా వేసవి తీవ్రత మొదలైన సమయంలో కూటమి ప్రభుత్వం రైతులకు నీరు అందిస్తామనడం హాస్యాస్పదముగా ఉందని విమర్శించారు. రైతులకు టిడిపి ప్రభుత్వం అన్యాయం చేస్తే రైతుల పరంగా రైతు పక్షాన నిలబడి దశల వారీగా పోరాటాలు సాగిస్తామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అయితే లైనింగ్ పనులు కూడా మొదలు కాని పక్షంలో సకాలంలో చెరువులన్నిటికీ నీటిని విడుదల చేస్తామని ప్రగల్భాలు పలకడం భావ్యం కాదన్నారు. ఈ జిల్లాకు ప్రాతినిథ్యం వహిస్తున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తన నియోజకవర్గంలో కూడా చెరువులకు నీటిని నింపక పోతున్నారని పేర్కొన్నారు.ఇక ఇతర ప్రాంతాలకు నీరు ఎలా అందిస్తారనే అనుమానం వ్యక్తం చేస్తున్నామన్నారు. వైఎస్ఆర్



కాంగ్రెస్ పార్టీ ఆరేళ్ల నుండి హిందూపురం ప్రాంతానికి నీరు విడుదల చేయలేదని కూటమి నాయకులు ప్రకటనలు గుప్పిస్తున్నారని ఆ బూటకపు మాటలను ఖండిస్తున్నామన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర రెడ్డి చొరవతో హంద్రీనీవా కాలువలు ద్వారా నీటిని తెప్పించడానికి ముఖ్య కారణం అన్నారు. అది మరచి తెలుగుదేశం ప్రభుత్వం నీటిని తెప్పించినట్లు ప్రగల్భాలు పలకడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బలరామరెడ్డి, వైస్ మున్సిపల్ చైర్మన్ పి.ఎస్ జబివుల్లా, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గోన్నారు.

## పట్టణంలో రెండు రోజులు నీటి సరఫరా ఉండదు

### - మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్:** నీటి సరఫరాకు సంబంధించిన తంబాపురం వాటర్ ప్లాంట్ నందు అగ్ని ప్రమాదం జరగడం వలన విద్యుత్ లైన్లు పూర్తిగా కాలిపోవడం జరిగిందని, అందువలన ఈ నెల 24, 25వ తేదీలలో నీటి సరఫరా ఉండదని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యుత్ లైన్లు మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని, అందువలనే నీటి సరఫరాను చేయలేకపోతున్నామని తెలిపారు. కావున ప్రజలు గమనించి సహకరించాలని వారు తెలిపారు.

## 120వ ప్రపంచ రోటరీ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఎగ్జామినేషన్ రైటింగ్ పాడ్స్ అందజేత



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** 120వ ప్రపంచ రోటరీ దినోత్సవం సందర్భంగా రూ.70వేలు విలువ చేసే 1300 పై చిలుకు ఎగ్జామినేషన్ రైటింగ్ పాడ్స్ ను ఉచితంగా పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల కళాశాల విద్యార్థులకు ప్రాధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పిల్లల్లో పరీక్షలకు సంబంధించిన చాలా విషయాల్లో అవగాహన కల్పించి భయాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శివానంద సెక్రటరీ శ్రీనివాసులు డిఆర్ఆర్ నాగార్జున రోటరియన్స్ పాల్గొన్నారు.

## వివాహా కార్యక్రమానకు హాజరైన ఆకుల విజయ్ కుమార్ బాబు



**నార్పల, మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని శ్రీ దుర్గాంజనేయ స్వామి దేవస్థానంలో జరిగిన ఋషింగప్ప వెడ్స్ వేదిక(నిర్మలా) వివాహానికి నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం ఎఫెక్ట్

- రుద్రంపేట పంచాయతీలో మారిన విద్యుత్ లైన్లు
- విద్యుత్ సమస్య ఉందంటూ ఎమ్మెల్యే దగ్గుపాటికి తెలిపిన టిడిపి నాయకులు, స్థానికులు
- లైన్లు మార్చాలంటూ విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు
- రెండు రోజులుగా చురుగ్గా సాగుతున్న పనులు



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** మీ ఇంటికి- మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు వేగంగా పరిష్కారం కనిపిస్తోంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారు. అక్కడ ఆయన దృష్టికి వచ్చిన సమస్యల్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా రుద్రంపేట పంచాయతీలో ఆయన మీ ఇంటికి -మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీల్లో గత కొన్నేళ్లుగా నెలకొన్న విద్యుత్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తరచూ ఇక్కడ విద్యుత్ సమస్య వస్తోందని, లో ఓల్టేజ్ ఉందన్నారు. ఆది లక్ష్మి విల్లాస్ ప్రాంతంలో విద్యుత్ లైనింగ్ లేదని చెప్పారు. దీంతో వెంటనే విద్యుత్ శాఖ అధికారులను పిలిచి ఎందుకు ఇలాంటి సమస్య ఉందని ఆరా తీశారు. ఇక్కడ 100కెవి కెపాసిటీ ట్రాన్స్ఫార్మర్స్ ఉన్నాయని వీటిని పెంచాల్సి ఉంటుందని చెప్పారు. వెంటనే ఆయన విద్యుత్ శాఖ ఎస్ఈతో ఫోన్ లో మాట్లాడారు. కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే లైన్లు మార్చాలని చెప్పారు. ఎమ్మెల్యే ఆదేశాలతో విద్యుత్ శాఖ సిబ్బంది రెండు రోజుల నుంచి ఇక్కడ లైనింగ్ పనులు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న 100కెవి కెపాసిటీ ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో 160కె.వి కెపాసిటీ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్ సౌకర్యం లేని కాలనీ కొత్త లైనింగ్ లాగారు. అంతే కాకుండా పంచాయితీకి పాత ట్రాన్స్ ఫార్మర్ల స్థానంలో నూతనంగా 12 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేశారు. అలాగే వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు. ఎమ్మెల్యే తమ కాలనీకి వచ్చిన సమయంలో సమస్యను చెప్పామని అయితే ఇంత వేగంగా స్పందిస్తారని అనుకోలేదని స్థానికులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాటల మనిషి కాదని చేతల మనిషి అని అన్నారు. స్థానిక టీడీపీ నాయకులు మాట్లాడుతూ మీ ఇంటికి -మీ ఎమ్మెల్యే ద్వారా సమస్యలు ఏ విధంగా పరిష్కారం అవుతున్నాయో చెప్పేందుకు ఈ సంఘటనే ఉదాహరణ అని అన్నారు.

## చమన్ ఫంక్షన్ హాల్ వద్ద టూవీలర్ అపహరణ

**అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ :** రుద్రంపేట పరిటాల రవి పెట్రోల్ బంక్ వద్ద ఎదురుగా ఉన్న చమన్ ఫంక్షన్ హాల్ బయట పార్కింగ్ చేసినటువంటి టూవీలర్ స్పెండర్ (ఏపీ 02 బి యు 6617) 2017 మోడల్ నెంబరు ఎత్తుకెళ్లారు. సి . ఖాదర్ భాష కుటుంబ సమేతంగా వివాహానికి వివాహానికి హాజరై బయటికి వచ్చిన తరువాత బండి కనపడకపోవడంతో ఫోర్త్ టౌన్ లో పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. అక్కడ ఉన్న సిసి ఫుటేజ్ లు పరిశీలించాలని కోరగా సంబంధిత వాళ్ళు మేనేజర్ లేదు ఉదయం పరిశీలిస్తాము అని చెప్పడం జరిగిందని వాహనమును పోగొట్టుకున్న ఖాదర్ భాషా తెలిపారు.



## వాహనాలు తనిఖీ చేసిన రూరల్ పోలీసులు

**తాడిపత్రి మేయర్ న్యూస్ :** తాడిపత్రి మండల పరిధిలోని హుసేనాపురం గ్రామం పరిధిలో రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఆదివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. తనిఖీలో భాగంగా వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే వాహనదారులు నిబంధనలు పాటించాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ. శివగంగాధర్ రెడ్డి హెచ్చరించారు.

## ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గా వీ.టి రామాంజనేయులు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** కడప నగరంలో జరుగుతున్నటువంటి ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభలో రెండో రోజు అనంతపురం జిల్లా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రతినిధులుగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున తో పాటు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి చెన్నప్ప యాదవ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాముడు యాదవ్ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు కౌలు జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్లపాళ్ల రామకృష్ణ రైతు సంఘం నాయకులు నరసింహుడు తదితరులు పాల్గొన్నారు. ఈ మహా సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరయ్య అధ్యక్షతన వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలిండియా రైతు సంఘం కార్యదర్శి రావులు వెంకయ్య గారు గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి ప్రసాద్ గారు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.కాటమయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, సమక్షంలో మహా సభలు విజయవంతంగా జరిగాయి. కరువు పీడిత రాయలసీమ నీటి అవసరాలు - ప్రాజెక్టుల పూర్తికి నిధులు,నికర జలాల ఆవశ్యకత,అంతః రాష్ట్ర నీటి వివాదాలు - పాలక ప్రభుత్వాల వైఖరి- పరిష్కార మార్గాలు - భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ లపైన ,ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందాలనే ఉద్దేశం తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతన్నా మీ వెంటే మేమంతా అంటూ రైతాంగ రక్షణకై సాగినట్టు వంటి ఈ మహాసభలు కడప నగరంలో విజయవంతంగా జరిగాయి.